www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
14.02.2024
సంపుటి:2 సంచిక:123

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

TS RERA
TELANGANA STATE REAL ESTATE REGULATORY AUTHORITY

## 'రెరా' రిజిస్ట్రేషన్ లేకుండా ప్రకటనలు ఇస్తే ఇక చర్యలే !

- రూల్స్‌క్రాస్‌చేసినవారిని ఉపేక్షించేది లేదు
- ఆదేశాలు జారీ చేసిన రెరా అధికారులు

..మిగతా 2 లో



## 'మేడిగడ్డ'పై జ్యుడీషియల్ ఎంక్వైరీ

- ప్రాజెక్టు సందర్శనలో సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు విజిట్
- బ్లాక్-7 కింద పగుళ్లు చూపిన ముఖ్యమంత్రి
- 18, 19, 20 పిల్లర్లకు భారీ ఎత్తున పగుళ్లు,
- డేంజర్‌బెల్స్.. నిట్ట నిలువునా చీలిన పిల్లర్లు..
- 2 రోజుల్లో ప్రాజెక్టులపై అసెంబ్లీలో శ్వేతపత్రం
- కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ఇసుకపై పేక మేడనా?
- ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే..
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

సవాళ్లు.. ప్రతి సవాళ్లతో తెలంగాణ రాజకీయం వేడెక్కింది. నల్లగొండ వేదికగా కృష్ణా జలాలపై బీఆర్ఎస్ చీఫ్‌కేసీఆర్‌ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. ఇక తగ్గేదే లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. అటు సీఎం రేవంత్‌రెడ్డి కూడా మేడిగడ్డ వేదికగా.. బీఆర్ఎస్‌పై సింహ గర్జన చేశారు. అన్ని పాపాలకు కేసీఆరే కారణమని ఆరోపించారు. అవినీతిపై చర్చ జరగకూడదనే అసెంబ్లీకి రాకుండా నల్గొండకు వెళ్లారని ఫైర్ అయ్యారు. ఇలా కేఆర్ఎంబీ కి ప్రాజెక్టుల అప్పగింతపై సోమవారం అసెంబ్లీలో చర్చ.. రచ్చ జరిగితే.. మంగళవారం తెలంగాణ అసెంబ్లీలో మేడిగడ్డ ఇష్యూపై మాటల యుద్ధం కొనసాగింది. మేడిగడ్డలో భారీ అవినీతి జరిగిందని.. డిజైన్‌లోనే అనేక లోపాలున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. ప్రాజెక్టుల ద్వారా వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైందని..

..మిగతా 2 లో



## కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చామనడం పచ్చి అబద్ధం

- గోబెల్స్‌ప్రచారంతో కేసీఆర్ కాలం గడిపిండు
- ప్రాజెక్టుల సందర్శనలో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- మేడిగడ్డ కుంగుబాటుపై పవర్ పాయింట్‌ప్రజంటేషన్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మేడిగడ్డ ప్రాజెక్ట్‌ను సీఎం రేవంత్ రెడ్డి బృందం పరిశీలించింది.. అనంతరం మేడిగడ్డ ప్రాజెక్ట్‌పై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ వీక్షించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చామనడం పచ్చి అబద్ధమన్నారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వలేదని,

..మిగతా 2 లో



## వెంటపడుతం.. వేటాడుతం

- మందిమీద బద్నాంపెట్టి బతుకుదామనుకుంటున్నారా?
- కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక ఆటబొమ్మ కాదు
- గవర్నమెంట్ పోంగనే కట్కేసినట్టే బంద్ అవుతుందా కరెంటు?
- ఇది రాజకీయ సభ కాదని... ఉద్యమ సభ, పోరాట సభ
- కృష్ణా జలాల్లో మన వాటాను మనం సాధించుకోవాలి
- బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పోయింది
- నాగార్జున సాగర్‌లో కుంగిపోలేదా..? కడెం గేట్లు కొట్టుకుపోలేదా..?
- ట్రిబ్యునల్ ముందు గట్టిగా వాదించాలి.. ఢిల్లీకి అఖిలపక్షం తీసుకుపోవాలి
- తెలంగాణకు అన్యాయం జరిగితే తన కట్టె కాలే వరకు పులిలాలేచి కొట్లాడుతా
- కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆగ్రహం

> ప్రభుత్వాన్ని నడిపే చేతగాక మందిమీద బద్నాంపెట్టి బతుకుదామనుకుంటున్నారా? అట్లగాదు బిడ్డా జాగ్రత్తా..! బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతాం అంటూ అధికార కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరావు హెచ్చరించారు. ఛలో నల్లగొండ సభలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ గవర్నమెంట్ పోంగనే కట్కేసినట్టే బంద్ అవుతుందా కరెంటు? నేను తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటు దానికి ఏం రోగం అయ్యింది.. మాయ రోగం వచ్చిందా? యాడపోయే కరెంటు అంటూ మండిపడ్డారు.

### పాలిచ్చే బర్రెను కాదని..

బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పోయిందని చెప్పారు. ఫ్లోరైడ్ భూతంపై గతంలో ఏ నాయకుడూ పోరాడలేదని అన్నారు. నా రాష్ట్రం, నా గడ్డ అనే ఆరాటం ఉంటే ఎక్కడి వరకైనా పోరాడొచ్చని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాలిచ్చే బర్రెను కాకుండా దున్నపోతును తెచ్చుకున్నారని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పోరాటం చేసి తెచ్చుకున్న రాష్ట్రాన్ని పదేళ్లు పాలించానని చెప్పారు. తెలంగాణ కోసం చివరి శ్వాస వరకు పోరాడుతానని అన్నారు.

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

**ఐదు జిల్లాల జీవన్మరణ సభ**

ఇది రాజకీయ సభ కాదని... ఉద్యమ సభ, పోరాట సభ అని చెప్పారు. ఐదు జిల్లాల జీవన్మరణ సభ అని అన్నారు. నీళ్లు లేకపోతే మన బతుకు లేదని అన్నారు. మన నీళ్లను కాజేయాలనుకుంటున్న వాళ్లకు ఈ సభ ఒక హెచ్చరిక అని చెప్పారు. కృష్ణా జలాలు మన జీవన్మరణ సమస్య అని చెప్పారు. కృష్ణా జలాల్లో మన వాటాను మనం సాధించుకోవాలని అన్నారు. ఇది చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం అని చెప్పారు. తన తుదిశ్వాస వరకు తెలంగాణకు అన్యాయం జరగనివ్వనని... పులిలా లేచి కొట్లాడతానే తప్ప, పిల్లిలా ఉండనని కేసీఆర్ అన్నారు.

**రైతుల పొలాలు ఎండబెడుతారా..**

కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక ఆటబొమ్మ కాదు.. అవగాహన చేసుకొని మాట్లాడాలి అని కేసీఆర్ పేర్కొన్నారు.ఇవాళ

..మిగతా 2 లో



## ఒకటి రెండు పిల్లర్లు కుంగిపోతే రాజకీయమా?

- కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజే కాదు
- ప్రజలను డైవర్ట్ చేయడం కోసమే మేడిగడ్డ పర్యటన
- పార్లమెంటు ఎన్నికల్లో కాళేశ్వరంతో లబ్ధిపొందేందుకు కుట్రలు
- అధికారంలో ఉన్న నాడు ప్రాణహిత చేవెళ్లను ఎందుకు కట్టలేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఒక్క బ్యారేజీలో ఒకటి రెండు పిల్లర్లు కుంగిపోతే కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదని.. అది 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం కలగలిసిన సమూహమే కాళేశ్వరం ప్రాజెక్టు అని స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు మాట్లాడారు.

**మేడిగడ్డ ప్రాజెక్టును సరిదిద్దండి**

మేడిగడ్డ పర్యటన ద్వారా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లబ్ధిపొందిన ప్రజలను అడగాలని ప్రభుత్వానికి సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాళేశ్వరాన్ని వాడుకుంటున్నారని ఆరోపించారు. మేడిగడ్డ సందర్శనకు వెళుతున్న దారిలోనే ఉన్న రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడాలని సూచించారు. గతంలో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగనాయకసాగర్‌ను చూసి అద్భుతమని మెచ్చుకున్నారని గుర్తుచేశారు. మేడిగడ్డ ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నం చేయాలని, విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

**ఆ జలాల వల్లే టన్నుల కొద్ది పంట**

చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాంతంలో ప్రాణహిత కట్టాలని చూస్తే అనేక అడ్డంకులు వస్తాయన్న హరీష్ రావు.. నాడు కేంద్రం, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ప్రాణహిత చేవెళ్లను ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం నీళ్లు లేని ప్రాంతం నుంచి ప్రాజెక్టును తరలించి పంటలకు నీళ్లు అందించిందన్నారు. ఆ జలాల వల్లే మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండిందని తెలిపారు.

**ప్రజలందరూ గమనిస్తున్నారు**

కాంగ్రెస్ హయాంలో పంజాగుట్ట ఫ్లై ఓవర్ కూలి 20 మంది చనిపోయారని, దేవాదుల పైపులు పేలి నీళ్లు ఆకాశమంత ఎగిరాయన్నారు. అలాంటి ఘటనలు జరగడం బాధాకరమని చెప్పారు. కానీ తాము ముందుకు వెళ్లాం కదా అని అన్నారు.



## నల్గొండను నాశనం చేసిందే కేసీఆర్

- ఇక్కడి ప్రజల రక్తంలోనే ఉద్యమం ఉంది
- నియంత భావజాలాన్ని ఇక్కడి ప్రజలు నమ్మరు
- ప్రాజెక్టులను పదేండ్లు పడావు పెట్టిండు..
- బీఆర్ఎస్‌మీటింగ్ కు.. నా ఇంటికి వచ్చే విజిటర్లంత మంది రాలె..
- పబ్లిక్‌మీటింగ్‌లో మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలె
- ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైర్

..మిగతా 2 లో

## బీఆర్ ఎస్.. కాంగ్రెస్ డ్రామాలు!

- ఒకరు కృష్ణా జలాలపై.. మరొకరు కాళేశ్వరంపై రచ్చ
- ఎన్నికలల్లో లబ్ధికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రయత్నాలు
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**విశాలభారతి,హైదరాబాద్:**

ఒకరు కృష్ణా జలాలపై, మరొకరు కాళేశ్వరంపై రచ్చ చేస్తూ ఎంపీ ఎన్నికల్లో లబ్ధిపొందాలని రెండు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలను రెచ్చగొట్టి, నరేంద్ర మోదీ పట్ల జనంకు ఉన్న సానుకూల ధోరణిని డైవర్ట్ చేసేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్డ్రామాలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వరంగల్లోని వేయి స్తంబాల గుడి మండపం పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే.. కాళేశ్వరంపై దర్యాప్తు చేయడానికి సీబీఐ సిద్ధంగా ఉందని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు రావడం లేదో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరకుమారిడి మాటలు తప్ప కాంగ్రెస్ చేతలు లేవని మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీ, పాలక పార్టీ కూడబలుక్కోని నాటకాలు




ఆడుతున్నాయని ఆరోపించారు. మేడిగడ్డ డ్యామేజీ వ్యవహారాన్ని పొలిటికల్ మైలేజ్ కోసం కాంగ్రెస్వాడుకుంటున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ బంద్పెట్టి.. మేడిగడ్డకు ఎందుకు వెళ్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. పార్లమెంట్

..మిగతా 2 లో

## మరికొన్నేండ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్!


- మే నెలాఖరుకు ఉమ్మడి రాజధాని హక్కును కోల్పోతున్న ఏపీ
- మరికొంత కాలం పొడిగించాలని వైసీపీ నేతల కామెంట్
- ఎన్నికల వేళ రెండు రాష్ట్రాల మధ్య రాజధానిపై చర్చ
- తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతల సంచలన వ్యాఖ్యలు
- వైసీపీ ఎన్నికల స్ట్రాటజీలో భాగమేనన్న తెలంగాణ కాంగ్రెస్
- హైదరాబాద్‌జోలికి రావొద్దన్న బీజేపీ నేతల కామెంట్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఎన్నికల వేళ ఏపీ రాజధాని అంశం మరోసారి కాక పుట్టిస్తోంది. అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్ వైజాగ్ అయ్యే దాకా హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలన్న వాదన వైసీపీదైతే, తిరుపతి రాజధాని అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తెర మీదకి తెచ్చింది. ఆస్తుల పంపకం, హామీల అమలు జరగకుండా రాజధానిపై హక్కు వదులు కోకూడదంటున్న రాయలసీమ ఉద్యమకారులు తిరుపతి క్యాపిటల్‌పై రాజకీయ ఒత్తిడికి డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎన్నికల సమయంలో ఏపీ రాజధాని హడావుడి హాట్ టాపిక్ గా మారబోతోంది. రెండుగా విడిపోయిన తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ అంశంపై ఇప్పుడు పొలిటికల్ చర్చ ప్రారంభమైంది. మే నెల చివరి నాటికి హైదరాబాద్ ఉమ్మడి రాజధాని హక్కును ఏపీ కోల్పోతున్న తరుణంలో రాజధాని అంశం ఆసక్తికరంగా మారింది. మూడు రాజధానులతో ముందుకు వెళ్తున్న వైసీపీ పరిపాలన రాజధానిగా విశాఖపట్నం అయ్యే దాకా హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగాలంటోంది. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను మరికొంత కాలం కొనసాగించాలని ఏపీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం

..మిగతా 2 లో



# కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చామనడం పచ్చి అబద్ధం

మొదటిపేజీ తరువాయి

రూ.94 కోట్లు ఖర్చు చేసి నీళ్లు ఇచ్చింది 98, 570 ఎకరాలకు మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం కరెంటు బిల్లులే ప్రతీ ఏటా రూ.10, 500 కోట్లు ఖర్చవుతోందని, ప్రతీ ఏటా బ్యాంకు రుణాలు, ఇతరత్రా చెల్లింపులకు రూ.25వేల కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం పూర్తి కావడానికి దాదాపు రూ.2లక్షల కోట్లు ఖర్చవుతుందని, ఇప్పటి వరకు అబద్ధపు ప్రచారాలతో కేసీఆర్ కాలం గడిపారన్నారు రేవంత్ రెడ్డి. 2020లోనే ఈ బ్యారేజీకి ముప్పు ఉందని అధికారులు ఎల్&టీ కి లేఖ రాశారని, సమస్యను పరిష్కరించకుండా ముందుకు వెళ్లడం వల్లే బ్యారేజీకి ఈ పరిస్థితి తలెత్తిందన్నారు రేవంత్ రెడ్డి.

అంతేకాకుండా..'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ను ఒకే రకమైన టెక్నాలజీతో నిర్మించారు. మూడు బ్యారేజీల్లో ఎక్కడా నీళ్లు లేవు. నీళ్లు నింపితే కానీ భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు రాబోతున్నాయో తెలియని పరిస్థితి. ఎన్నికల ముందు ఇష్యూ అవుతుందనే ఈ బ్యారేజీల్లో నీళ్లు లేకుండా చేశారు. మేడిగడ్డ కుంగినప్పుడు పోలీసుల నిర్బంధం తో రాలేక పోయాము. రాహుల్ గాంధీ తో కలిసి రావడానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చింది. అప్పుడు ఏం జరిగింది అని చూసే అవకాశం రాలేదు. తన తప్పులు కప్పి పుచ్చుకోవాలని చూసింది గత ప్రభుత్వము. ప్రాజెక్టు డిసైన్ లోపం.. బడ్జెట్ అంచనా లోపం తో అవినీతి. . కాగ్ నివేదిక లో కూడా వేల కోట్ల దోపిడీ పాల్పడింది అని చెప్పింది. విజిలెన్స్ నివేదికపై చర్చ జరిగితే బండారం బయట పడుతుంది అని కేసీఆర్.. కేఆర్ఎంబీ పేరుతో సభ పెట్టుకున్నాడు. కాంగ్రెస్ మీద ఎదురు దాడి చేసిండు. సుద్దాపుస మాటలు మాట్లాడుతున్నాడు కేసీఆర్. చావు నోట్లో తలకాయ పెట్టినోడివి అయితే..అసెంబ్లీ లో అడుగు ఎందుకు పెట్టడం లేదు. . సత్యహరిచంద్రుడి కి తమ్ముడివే అయితే.. సభకు ఎందుకు రావు. డిసెంబర్ 1..2023 లో స్మితా సబర్వాల్ ఏం రాశారు. మీ దగ్గర ఇరిగేషన్ సెక్రెటరీ గా పని చేసిన ఆమె రాసిన లేఖ బయట పెట్టినం కదా. మేడిగడ్డ అందరం కలిసి పోదాం అని అడిగిన. మీరు రాలేదు. మీకు వీలైన టైం చెప్పండి అని కూడా చెప్పినం అయినా రాలేదు..' అని రేవంత్ అన్నారు.

# మేడిగడ్డ'పై జ్యుడీషియల్ ఎంక్వైరీ

మొదటిపేజీ తరువాయి

కానీ భూములు ఇచ్చిన రైతులకు మాత్రం న్యాయం జరగలేదన్నారు. దేవాలయాలు భక్తులకు ఎంత పవిత్రమైనవో.. రైతులకు ప్రాజెక్టులూ అంతేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రాజెక్టుల రీడిజైన్ అనే బ్రహ్మపదార్థాన్ని కనిపెట్టారని సెటైర్లు వేశారు. 38 వేల 500 కోట్ల అంచనాతో ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 1 లక్షా 47 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. అంచనాలు ఎలా పెంచారు? రీడిజైనింగ్ ఎలా చేశారు? సాంకేతికపరమైన అంశాలు ఏమున్నాయి? నిపుణులు ఇచ్చిన డీపీఆర్ ఎక్కడ? అనే ప్రశ్నలు ఇప్పటికీ ప్రశ్నల్లాగే మిగిలాయన్నారు.

**శాసన సభ దగ్గరుందా? నల్గొండ దగ్గరుందా?**

'ప్రతిపక్ష నేత కేసీఆర్‌నల్గొండ సభకు ఎలా వెళ్లారు..? నల్గొండ దగ్గర ఉందా..? శాసన సభ దగ్గరుందా..? దోపిడీ వల్ల మేడిగడ్డ బలైంది.. అన్నారం సుందిళ్ల సున్నం అయ్యాయి' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. స్వార్థం వీడి.. ప్రతిపక్ష నాయకుడు హోదాను గౌరవంగా నిర్వర్తించండంటూ సూచించారు. హరీశ్ రావు లాంటి వారికి ఆ పార్టీలో విలువలేదు.. అందుకే అసెంబ్లీకి కేసీఆర్‌రావాలని కోరామన్నారు. మమ్మల్ని బెదిరించి బతకాలని చూస్తున్నారు.. కాళేశ్వరంలో జరిగిన అవినీతిలో మీకు భాగస్వామ్యం లేకపోతే ఎందుకు మొఖం చాటేస్తున్నారన్నారు. అసెంబ్లీకి వచ్చి కేఆర్ఎంబీపై మీ అనుభవాన్ని తెలపాలంటూ సూచించారు. రేపు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుందని కొత్త డ్రామాలు మొదలు పెట్టారంటూ విమర్శించారు. మేడిగడ్డ సందర్శనకు చీకటి మిత్రులు బీజేపీ ఎమ్మెల్యేలు కూడా ఎవరు రాలేదన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు వస్తారు అనుకున్నాం.. కానీ రాలేదు. ఇద్దరి నైజం ఒక్కటేన్నారు. బీజేపీ కేసీఆర్‌అవినీతిని నిలదీస్తారా..? కాపాడుతారా..? అంటూ ప్రశ్నించారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై జ్యుడీషియల్‌ఎంక్వైరీ కి నిర్ణయించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ సీబీఐ విచారణకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. కేసీఆర్‌ను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు. వరంగల్ కు వచ్చిన కిషన్ రెడ్డి మేడిగడ్డ కు ఎందుకు రాలేదంటూ ప్రశ్నించారు.



**బ్యారేజ్‌కింద ఇసుక కదలడం వల్లే కూలింది**

మేడిగడ్డ బ్యారేజీ కింద ఇసుక కదలడం వల్లే కుంగిపోయిందని గత పాలకులు చెప్పారన్న రేవంత్‌రెడ్డి.. ఇసుక కదిలేలా పేకమేడలు నిర్మించారా? అని ప్రశ్నించారు. బ్యారేజీ వద్దకు ఎవరూ వెళ్లకుండా.. చూడనీయకుండా పోలీసు పహారా పెట్టారని ఆరోపించారు. ప్రాజెక్టుల వద్ద ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించి రెండు మూడు రోజుల్లో శ్వేత పత్రం విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**బస్సుల్లో కాళేశ్వరానికి సీఎం బృందం..**

మేడిగడ్డ సందర్శనకు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక బస్సుల్లో బయల్దేరారు. ఎంఐఎం సభ్యులు వీరి వెంట ఉన్నారు. ఈ పర్యటనకు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు దూరంగా ఉన్నారు. రోడ్డు మార్గాన కావడంతో మధ్యాహ్నం 3:30 గంటలకు చేరుకునే అవకాశం ఉంది. సీఎం రేవంత్, రాష్ట్ర మంత్రుల పర్యటన నేపథ్యంలో ప్రాజెక్టు సమీపాన పోలీసులు భద్రతను పటిష్టం చేశారు. సాయంత్రం 5, 6 గంటల మధ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఆ తర్వాత సీఎం రేవంత్, మంత్రుల మీడియా సమావేశం నిర్వహించారు. ఇక రాత్రి 7 గంటలకు తిరిగి హైదరాబాద్ బయల్దేరి వెళ్లింది సీఎం బృందం.

**రెండు రోజుల్లో శ్వేతపత్రం**

ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చి అంచనాలు పెంచారని బీఆర్ఎస్ నేతలను సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. సుమారు రూ. 38,500 కోట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు అంచనా.. ఇప్పటికి లక్షా 47వేల కోట్లకు చేరిందని.. భవిష్యత్‌లో పూర్తి చేయాలంటే ఎంత ఖర్చు అవుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలా రూ. వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్ట్ కడితే.. కుంగిపోయిందని అన్నారు. 'ఇసుకలో పేకమేడలు కట్టారా'? అంటూ ప్రశ్నించారాయన. మేడిగడ్డ వెళ్లాక విజిలెన్స్ నివేదికను సభ్యులకు అందజేసి.. సభలో రెండు రోజుల్లో శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించేందుకు మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మరోసారి కోరారు. 'అందరం కలిసి వెళ్దామని బస్సులను సిద్ధం చేశాం. కేసీఆర్‌కు బస్సులో అంతదూరం ప్రయాణించడం ఇబ్బందిగా ఉంటే.. ఆయన కోసం బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో ప్రభుత్వ హెలికాప్టర్ సిద్ధంగా ఉంది. తాజ్‌మహల్ అంతటి అద్భుతాన్ని.. కేసీఆర్ మేడిగడ్డలో ఆవిష్కరించారు. ఆ అద్భుతాన్ని కేసీఆర్ అక్కడికి వచ్చి వివరిస్తే బాగుంటుంది? అలాగే మేడిగడ్డకు రావాలంటూ హరీశ్ రావును కూడా ఆహ్వానిస్తున్నాం' అని సీఎం అన్నారు.

## అజెండాలో లేని అంశంపై మాట్లాడారు : మాజీ మంత్రి హరీశ్‌రావు

అసెంబ్లీని ఏకపక్షంగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు.. మాజీ మంత్రి హరీశ్‌రావు. అజెండాలో లేని అంశంపై సీఎం మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో మేడిగడ్డపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు. గత కాంగ్రెస్ హయాంలో ఫ్లైఓవర్లు కూడా కూలిపోయాయన్నారు. కొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగినప్పుడు సరి చేయాలి కానీ రాజకీయం చేయొద్దన్నారు. మేడిగడ్డపై అసెంబ్లీలో చర్చిస్తామని.. ప్రాజెక్ట్‌పై శ్వేతపత్రం కూడా విడుదలచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో.. సభలో జల సమరం కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి.



# బీఆర్ ఎస్.. కాంగ్రెస్ డ్రామాలు!

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీనదిలో వేసినట్టేనని పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ సీటును తాము గెలుస్తామని జోస్యం చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా గెలుపు బీజేపీదేనని స్పష్టం చేశారు. మోదీ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

**– 60 కోట్లతో రామప్ప దేవాలయం అభివృద్ధి**

రామప్ప దేవాలయాన్ని రూ. 60 కోట్లతో అభివృద్ధి చేసి పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నామని కిషన్రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నామని, ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్‌లు, బోట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి అందించామని చెప్పారు. ములుగులో సమ్మక్కసారక్క గిరిజన యూనివర్సిటీని త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

# మరికొన్నేండ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్!

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారు. వైజాగ్‌లో పరిపాలన రాజధాని ఏర్పాటు అయ్యే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఉంచే అంశంపై కేంద్రంతో చర్చిస్తామని వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ప్రస్తుతం ఏపీలో రాజధాని నిర్మాణం చేపట్టే పరిస్థితి లేదని.. వాస్తవ పరిస్థితుల్ని రాజ్యసభలో ప్రస్తావిస్తామన్నారు. అయితే ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఇంకొన్నేళ్లు కొనసాగించాలన్న ప్రతిపాదన మంచిదే అని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే ఇది వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే అని.. పార్టీ విధానం కాదని తెలిపారు.

ఈ అంశంపై వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి భిన్నంగా స్పందించారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించడం సరికాదని తెలిపారు. ఇక ఐదేండ్లు కండ్లు మూసుకుని ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు పెంచాలనడం ప్రజలను మోసం చేయడమే అని టీడీపీ నేత పత్తిపాటి పుల్లారావు అన్నారు. అమరావతిని నాశనం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ ప్రతిపాదన సరికాదని బీజేపీ నేత, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికే ఎవరి పరిపాలన వారు సాగిస్తున్నారని గుర్తు చేశారు.

అయితే హైదరాబాద్ జోలికి వస్తే ఊరుకోబోమని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించారు. ఎవరి పాలన వాళ్లు చేసుకుంటున్న సమయంలోఈ ప్రతిపాదన మంచిదికాదన్నారు. ఉమ్మడి రాజధాని కామెంట్స్‌పై తెలంగాన కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కోసం వైసీపీ సెంటిమెంట్ రాజకీయాలు తెరమీదకి తెస్తోందన్నారు అద్దంకి దయాకర్. వచ్చే ఎన్నికల్లో జగన్, కేసీఆర్ లబ్ధి కోసమే మొన్నటిదాకా కేఆర్ఎంబీ అంశం.. ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంశంతో మళ్లీ సెంటిమెంట్ రాజేస్తున్నారని అద్దంకి దయాకర్ ధ్వజమెత్తారు. ఇంకా ఆంధ్ర తెలంగాణ సెంటిమెంట్ ఉంటుందనుకోవడం మూర్ఖత్వమని, పదేళ్ళలో ఏపీ రాజధాని ఏర్పాటు చేసుకోవడంలో అక్కడి రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని అద్దంకి దయాకర్ విమర్శించారు.అయితే కాంగ్రెస్ ఇప్పుడు మరోసారి తిరుపతి క్యాపిటల్ అంశాన్ని తెరమీదికి తెచ్చింది. 1953 లోనే రాయలసీమలోని తిరుపతి రాజధాని కావాల్సి ఉందంటున్న వాదన ఆ పార్టీ లేవనెత్తుతోంది. బ్రహ్మంగారి కాలజ్ఞానం తిరుపతిని రాజధాని చేస్తోందన్న నమ్మకం వ్యక్తం చేస్తోంది. తిరుపతి రాజధాని కానుందంటున్న మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్, తిరుపతి రాజధాని అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నాయంటున్నారు. బ్రహ్మం గారి మాట నిజం కాబోతోందని తిరుపతికి రాజధానిని చేసేందుకు రాజకీయ ఒత్తిడి తీసుకొస్తామంటున్నారు చింతామోహన్.

ఇక రాయలసీమ రాష్ట్రానికి శాశ్వత రాజదాని ఇవ్వాల్సిందే నంటున్న రాయలసీమ ఉద్యమకారులు కాంగ్రెస్ డిమాండ్‌ను స్వాగతిస్తున్నారు. 2014 విభజన సమయంలోనే తిరుపతి రాజధాని అంశంపై అప్పటి ఎంపీ చింతామోహన్ ఇచ్చిన లేఖను పరిగణలోకి తీసుకున్న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ శివరామకృష్ణన్ కమిటీకి రెఫర్ చేశారని చెబుతున్నారు. అధికారికంగా అప్పటి ప్రధాని మన్మోహన్ పరిగణలోకి తీసుకోవాలని లేఖ రాసిన అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే తిరుపతికి రాజధాని వచ్చి ఉండేదంటోంది రాయలసీమ మేధావుల ఫోరం. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలన్న అంశం హక్కులతో కూడుకున్నదంటోంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న చిన్న చిన్న విషయాలతో పలు సమస్యలు పెండింగ్ లో ఉన్నాయంటున్న రాయలసీమ ఉద్యమకారులు విభజన చట్టం హామీలు అమలయేంత వరకు హైదరాబాద్‌పై ఉమ్మడి హక్కు కొనసాగించాలంటున్నారు. పొలిటికల్ డిమాండ్ ను స్వాగతిస్తామని రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి అంటున్నారు.



# వెంటపడుతం.. వేటాడుతం

మొదటిపేజీ తరువాయి

గోదావరికి ప్రధానమైన ఉపనది ప్రాణహిత. ఇవాళ కూడా 5 వేల క్యూసెక్కుల నీళ్లు వస్తున్నాయి. అవి ఎత్తిపోయాలి. ఎల్ఎండీ, ఎంఎండీ నింపాలి. రైతులకు నీళ్లు ఇవ్వాలి. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే దుష్ట బుద్ధి పెట్టుకుని రైతుల పొలాలు ఎండబెడుతారా.. మహబూబాబాద్, డోర్నకల్, సూర్యాపేట, తుంగతుర్తికి నీళ్లు వస్తలేవు. తగ్గిపోతున్నాయి. ఇదా మీ రాజకీయం.. చిల్లర రాజకీయం అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

**రెండు మూడు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుంది?**

మేడిగడ్డ వద్ద 250 నుంచి 300 పిల్లర్లు ఉంటాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని గోదావరి మీద మూడు బ్యారేజీలు ఉంటాయి. 200 కిలోమీటర్ల టన్నెల్స్ ఉంటాయి. 1500 కి.మీ. కాల్వ ఉంటది. 19 సబ్‌స్టేషన్లు, 20 రిజర్వాయర్లు ఉంటాయి. ఇదంతా కాళేశ్వరం ప్రాజెక్టు కాదట. ఒక రెండు మూడు పిల్లర్లు కుంగిపోయాయి. ఎన్నిసార్లు కుంగిపోలేదు. సాగర్‌లో కుంగిపోలేదా..? కడెం ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోలేదా..? మొన్నటి దాకా మూసీ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోలేదా..? ఏదన్నపోతే సర్దాలి.. మంచిగా చేయాలి. తొందర రైతులకు నీళ్లు ఇవ్వాలి. మేం మేడిగడ్డం పోతాం.. బొందలగడ్డ పోతాం ఇది రాజకీయమా.. ఇది తెలివా..? ఇది కాదు రాష్ట్ర ప్రజలకు కావాల్సింది అని కేసీఆర్ సూచించారు.

**ఎవరున్నా వాటా కోసం కొట్లాడాలె**

అటు గోదావరి, ఇటు కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన సంపూర్ణమైన వాటా వచ్చేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తేల్చి చెప్పారు. ఇవాళ అసెంబ్లీలో తీర్మానం చేయంగనే కాదు.. అఖిలపక్షం తీసుకుని ఢిల్లీకి పోవాలి అని కేసీఆర్ డిమాండ్ చేశారు. ఏ గవర్నమెంట్ ఉన్నా.. ట్రిబ్యునల్ ముందు గట్టిగా వాదించి.. చరిత్ర మొత్తం చెప్పి.. మన అవసరాలు, కరువు చెప్పి, బాధలు చెప్పి.. మన వాటా ఇంత రావాలని కొట్లాడాలే అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తేల్చిచెప్పారు.

**ప్రజలను అలా అనొచ్చా..?**

తెలంగాణకు అన్యాయం జరిగితే తన చివరి వరకు, తన కట్టె కాలే వరకు పులిలాలేచి కొట్లాడుతానని అని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రమే నయం అని ఒక మంత్రి, అన్నదాతలను పట్టుకుని రైతుబంధు అడిగినోన్ని చెప్పుతో కొడతానని మరో మంత్రి మాట్లాడుతారా? కండకావరమా..? కండ్లు నెత్తికి వచ్చినాయా..? ప్రజలను అలా అనొచ్చా..? నోటి దురుసుతో మాట్లాడేటోళ్లరా... చెప్పులు పంటలు పండించే రైతులకు కూడా ఉంటాయి. రైతుల చెప్పులు గట్టిగా ఉంటయి.. ఒక్కటే చెప్పు దెబ్బతో మూడు పళ్లు ఊసిపోతాయి. ప్రజలను గౌరవించే పద్ధతా..? చేతకాకపోతే జర తర్వాత ఇస్తా.. లేదంటే మాకు చేయొస్తే లేదు అని చెప్పాలని కేసీఆర్ అన్నారు.

# 'రెరా' రిజిస్ట్రేషన్ లేకుండా ప్రకటనలు ఇస్తే ఇక చర్యలే !

- – రూల్స్‌క్రాస్‌చేసినవారిని ఉపేక్షించేది లేదు
- ఆదేశాలు జారీ చేసిన రెరా అధికారులు

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుండా రూల్స్‌క్రాస్‌చేసిన పలు రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు షోకాజు నోటీసులు జారీ చేస్తామని, 15 రోజుల లోగా వివరణ ఇవ్వాలని రెరా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. బిల్డాక్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ హఫీజ్ పేటలో ప్రీలాంచ్ కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జింకల తండాలో జీఆర్ఆర్ విశ్రాంతి రిసార్ట్స్ 'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుండా వ్యాపార ప్రకటనలు జారీ చేసి మార్కెటింగ్ కార్యక్రమాలు నిర్వహించడం పట్ల నిబంధనల ఉల్లంఘనగా గుర్తించి అధికారులు నోటీసులు ఇచ్చారు.

దీంతో పాటు.. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీల చెరువు గ్రామంలోని జీఆర్ఆర్ హైవే కౌంటీ ప్రాజెక్ట్, కూసుమంచి మండలం మునిగే పల్లి గ్రామంలో 'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుండా ప్రకటనలు జారీ చేస్తూ వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇండో క్వటార్ ప్రాజెక్టుకు, అబ్దుల్లాపూర్ మండలం అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారంలో 'రెరా' అనుమతి లేకుండా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు చేపడుతున్న అనంత వనస్థలి హిల్స్ ప్రాజెక్టుకు షోకాజు నోటీసు జారీ చేశారు. 'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుండా హైదరాబాద్ లో పలు ప్రాజెక్టులు చేపట్టేందుకు వ్యాపార ప్రకటనలు జారి చేస్తున్న గో గ్రీనే గ్రూప్ ప్రాజెక్టుకు 'రెరా' నిబంధనల అతిక్రమించినందుకు గాను నోటీసులిచ్చారు. అయితే.. 'రెరా' రిజిస్ట్రేషన్ లేకుండా రియల్ ఎస్టేట్ కంపెనీలు ప్రకటనలు జారీచేయడం, మార్కెటింగ్ కార్యక్రమాలు నిర్వహించడం 'రెరా' చట్ట ప్రకారం నిషేదమని, నిబంధనలు ఉల్లంగించిన ప్రాజెక్టులను ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని రెరా అధికారులు వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, యూడీఏ ఇతర స్థానిక సంస్థల నుంచి అన్ని అనుమతులు పొందిన తర్వాత 'రెరా'లో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు విధిగా రిజిష్టర్ కావాలని, సదరు రిజిస్ట్రేషన్ నంబర్ తప్పని సరిగా వ్యాపార ప్రకటనలలో ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేశారు.

# నల్గొండను నాశనం చేసిందే కేసీఆర్



- ఇక్కడి ప్రజల రక్తంలోనే ఉద్యమం ఉంది
- నియంత భావజాలాన్ని ఇక్కడి ప్రజలు నమ్మరు
- ప్రాజెక్టులను పదేండ్లు పడావు పెట్టిండు..
- బీఆర్ఎస్‌మీటింగ్ కు.. నా ఇంటికి వచ్చే విజిటర్లంత మంది రాలే..
- పబ్లిక్‌మీటింగ్‌లో మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలె
- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

'పదేండ్లు అధికారంలో ఉండి.. ఆంధ్రా నాయకులతో చెట్టాపట్టాలేసుకొని తిరిగి.. చేపల పులుసు తిని, రాయలసీమను రతనాలసీమ చేస్తానని శపథం చేసిన కేసీఆర్.. ఇప్పుడు అధికారం పోగానే గజినీలా గతం మరిచిపోయాడు' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. 2015 లో తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రాకు తాకట్టుపెట్టి తెలంగాణకు 299 టీఎంసీలకు ఒప్పుకొని ఇప్పుడు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

పదేండ్లు అధికారంలో ఉండి నల్గొండలో 70 శాతం పూర్తయిన ప్రాజెక్టులను కూడా పూర్తి చేయకుండా.. ఒక్క ప్రాజెక్టు కట్టకుండా మోసం చేసి.. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే నాటకాలు మొదలు పెట్టారని ఆయన ఆక్షేపించారు. నాలుగు రోజులు నా ఇంటికి కలవడానికి వచ్చే ప్రజలందరూ కలిస్తే కేసీఆర్ మీటింగ్ కు వచ్చినంత జనం ఉంటారని.. దానికోసం ఐదువందల మంది బీఆర్ఎస్‌లీడర్లు ఇరవై రోజులు కష్టపడి, పది జిల్లాల నుంచి పైసలిచ్చి తీసుకొచ్చి మీటింగ్ పెట్టారని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.

పబ్లిక్ మీటింగ్ లో మాట్లాడేటప్పుడు పరిణతితో నిజాలు మాట్లాడాలని ఆయన సూచించారు. కేసీఆర్ మీటింగ్ మొదలు పెట్టిన కాడి నుంచే అయిపోయేదాక అబద్ధాలతో ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని ఆయన ఆక్షేపించారు. నల్గొండ ప్రాజెక్టులన్నీ పదేండ్లు పడావు పడేసి.. కనీసం కన్నెత్తి చూడని కేసీఆర్‌ప్రజల దగ్గరికి రావడానికి మొహం లేక తన ఏజెంట్లతో కృష్ణా వివాదాన్ని రగిలించి.. ఆ మంటల్లో చలికాగుతున్నడాని.. వారి దురాగతాల్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. జీ.ఓ.నెంబర్ 46 తీసుకొచ్చి తెలంగాణ బిడ్డల పొట్టగొట్టి.. ఆంధ్రోళ్లకు అవకాశం కల్పించాడని ఆయన ఆరోపించారు. ఆంధ్రోళ్లు బ్రతకాలని నిత్యం ఆవేదన పడే సీమాంధ్ర సానుభూతిపరుడు కేసిఆర్ అని కోమటిరెడ్డి అన్నారు.

సీమాంధ్ర కోసం ఎంతకైన పోరాడే కేసీఆర్ తెలంగాణలో రాజకీయాలు వదిలేసి ఆంధ్రాలో (ఆంధ్రా రాష్ట్ర సమితి) పార్టీ పెట్టుకుంటే బావుంటుందని కోమటిరెడ్డి సూచించాడు.

రాళ్లు, రప్పలుండి వ్యవసాయం చేయని రియల్ ఎస్టేట్ భూములకు రైతుబంధు ఇచ్చి పేదల సొమ్మును పంచిపెట్టిన కేసీఆర్‌కు మేం నిజమైన రైతులకు రైతు భరోసా ఇస్తే నచ్చడం లేదని అన్నారు. ఆయనలాగా ప్రజల సొమ్మును తన మంది మాగధులకు పంచి పెట్టే అలవాటు కాంగ్రెస్ కు లేదని తెగెసి చెప్పారు. రైతుబంధు ఇవ్వడం లేదని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను చెప్పుతో కొట్టాలని అంటే దాన్ని రైతులకు అపాదించాలని చూడడం కేసీఆర్ కుటిల బుద్ధికి నిదర్శనమన్నారు. తమకు కేసీఆర్‌లా రైతులకు బేడీలు వేసిన చరిత్ర లేదని.. రైతుల్ని గుండెల్లో పెట్టుకున్న త్యాగమే ఉందని ఆయన స్పష్టం చేశారు. తమకు మాట్లాడడం చేతకాక కాదని.. కేసీఆర్ వయస్సుకు మర్యాద ఇస్తే ఆయన నిలబెట్టుకోవడం లేదని కోమటిరెడ్డి అన్నారు. అదనపు నిధులున్న తెలంగాణను పదేండ్లు పాలించి అప్పుల తెలంగాణ గా మార్చి ఇప్పుడు నీతులు చెప్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లలో ఒక్క ఇల్లు కట్టలేదు, ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని కేసీఆర్ కు అధికారం పోగానే ప్రజలు గుర్తుకు రావడం పట్ల కోమటిరెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఆయనేదో సీనియర్ రాజకీయ నాయకుడని మర్యాద ఇస్తే.. కల్లు కాంపౌండ్‌కాడ తాగుబోతుకంటే అధ్వాన్నంగా మాట్లాడుతున్నాడని కోమటిరెడ్డి నిప్పులు చెరిగారు. మెదక్ లో కేసీఆర్‌పై ఒక సామాన్య కార్యకర్తను నిలబెట్టి గెలిపిస్తం.. దమ్ముంటే గెలవాలని కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఆయన తన బిడ్డ లిక్కర్ కేసుల కోసం, కొడుకు అవినీతి కేసుల కోసం తెలంగాణ బిడ్డల బ్రతుకుల్ని తాకట్టు పెట్టి ఇప్పుడు అమాయకంగా, ఏం తెల్వదన్నట్టు నటించడం ఆయనకే చెల్లిందని ఎద్దేవా చేశారు.

నల్గొండ బిడ్డ శ్రీకాంత చారి త్యాగంతో తెలంగాణ వస్తే.. వారి తల్లికి పదవిస్తానని పదేండ్లు అవమానించాడని ఆరోపించారు. మంగళవారం నల్గొండ మీటింగ్ బ్యానర్ పై ఏ ఒక్క తెలంగాణ ఉద్యమకారుడి ఫోటో లేకుండా కేవలం కేసీఆర్ ఒక్కడి ఫోటో పెట్టుకొని.. నియంతగా వ్యవహరిస్తూ ఉద్యమకారుడు శ్రీకాంత చారి పేరు చెప్పడం ఎందుకని నిలదీశారు. రాబోయే రోజుల్లో కేసిఆర్ చరిత్ర మొత్తం ప్రజల ముందు పెట్టి ఆయన అహంకారానికి కళ్లెం వేస్తామని కోమటిరెడ్డి తేల్చి చెప్పారు. నల్గొండ ప్రజలు రక్తంలోనే ఉద్యమం ఉందని.. వారు ఇలాంటి నియంతృత్వ భావజాలాన్ని, నియంతల్ని నమ్మరని ఆయన తేల్చిచెప్పారు.

**బీఆర్ఎస్ బస్సులను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు..**

నల్లగొండ బహిరంగ సభకు వెళ్తుండగా కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రయాణిస్తున్న బస్సును కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ నేత గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసంలో లంచ్ ముగించుకొని బహిరంగసభకు బయలుదేరిన బస్సులను.. హైదరాబాదు రోడ్డులో ఉన్న హోటల్ మనోరామ దగ్గర భారీగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ.. బస్సులపై కోడి గుడ్లు విసిరారు. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు... కాంగ్రెస్ కార్యకర్తలను చదరగొట్టి రూట్ క్లియర్ చేశారు. బీఆర్ఎస్ నేతలు ప్రయాణించే బస్సు దారి పొడుగున కేసీఆర్ కు వ్యతిరేక కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్

www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily


# టీడీపీ హామీలు చైనా ప్రొడక్ట్స్ లాంటివి

- చంద్రబాబుపై విజయసాయిరెడ్డి పంచులు
- ఓటర్లను ఆకర్షించడానికి హామీలు
- భవిష్యత్తులో రాష్ట్రానికి టీడీపీ ఏమి చేయలేదు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మాజీ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ, రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఓటర్లను ఆకర్షించడానికి అనేక హామీలను గుప్పించింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో టీడీపీకి విశ్వసనీయత లేదని వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు. టీడీపీ హామీలను చవకైన చైనా ఉత్పత్తులతో పోలుస్తూ సెటైర్లు వేశారు.కత్తిపోట్లు, అబద్ధాల చరిత్ర, అవకాశవాదం, అధికారాన్ని హైజాక్ చేయడానికి రాజీపడటం తప్ప భవిష్యత్తులో టీడీపీ ఏమి చేయలేదు. టీడీపీ హామీలు కంటే చౌకైన చైనా ప్రొడక్ట్స్ మేలు. ఒకసారి కొనుగోలు చేసిన తర్వాత నష్టపోవాల్సిందే. ఏపీని మోసం చేయడం మానేయండి," అని ఆయన టీడీపీ నేతలనుద్దేశించి అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలను విస్మరించడం చంద్రబాబు నాయుడు లక్షణం అన్నారు. రెండ్రోజుల క్రితం శ్రీకాకుళంలో శంఖారావం బహిరంగ సభను ప్రారంభించిన సందర్భంగా నాయుడు తనయుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు సూపర్ 6 మేనిఫెస్టోను ప్రవేశపెట్టాడు. టీడీపీ హామీలలో ఏమున్నాయంటే.. 5 సంవత్సరాలలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడంతోపాటు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి, పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ. 15,000 అందించడం, అన్నదాత పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 మంజూరు చేయడం. ప్రతి మహిళ ఇంటికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ, 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు రూ.1500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.1.5 లక్షల కోట్ల అంచనా వ్యయంతో చూస్తే అవి అవాస్తవికమని పేర్కొంటూ చంద్రబాబు నాయుడు హామీలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇప్పటికే ఎదురుదాడికి దిగారు. రూ.70 వేల కోట్లతో చేపట్టిన నవరత్నాలు పథకానికి కూడా నిధులివ్వడం సవాలేనని, నిధులు ఎక్కడి నుంచి తెస్తారని జగన్ ప్రశ్నించిన విషయం తెలిసిందే. అయితే ఏపీలో వైసీపీ పార్టీ మాత్రం పొత్తు లేకుండా బరిలో దిగుతుండగా, టీడీపీ మాత్రం అటు జనసేన, ఇటు బీజేపీతో పొత్తు పెట్టకొని ఎలగైనా అధికారంలోకి రావాలని గట్టి ప్రయత్నాలు చేస్తోంది.

# బాంబులకే భయపడని కుటుంబం మాది

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- సీఎం జగన్ పై విమర్శలు
- శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో శంఖారావం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్ధాలేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. రోజుకో మోసం, పూటకో అబద్ధం అనేలా ఆయన పాలన సాగుతోందన్నారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన 'శంఖారావం' సభలో లోకేశ్ మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్ తీయని మాటలు చెప్పారని.. అధికారంలోకి రాగానే అన్నీ మర్చిపోయారన్నారు. ఏటా డీఎస్సీ అని చెప్పి ఎన్నికల ముందు నోటిఫికేషన్ ఇవ్వడమేంటని ప్రశ్నించారు. తెదేపాజనసేన ప్రభుత్వం రాగానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. రెండు నెలలు ఓపిక పట్టాలని.. నిరుద్యోగులు అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఈ మధ్య జగన్.. మీ బిడ్డ.. మీ బిడ్డ.. అని అంటున్నారని.. ప్రజలు జాలి చూపించొద్దని సూచించారు. పొరపాటున జగన్ ఎన్నికల్లో గెలిస్తే మీ బిడ్డనే కదా.. మీ భూమి తీసుకుంటానంటారని లోకేశ్ ఎద్దేవా చేశారు. "రూ.కోట్లు ఖర్చు పెట్టి యాత్ర2 సినిమా తీశారు. అది వైసీపీకి అంతిమయాత్రగా మారింది. డబ్బులిచ్చి సినిమాకు వెళ్లమన్నా.. ఎవరూ పోవడం లేదు. టీడీపీ హయాంలో జరిగిన నిర్మాణాలకు జగన్ రంగులు వేసుకుంటున్నారు. ఆయన్ను చూస్తే కోడికత్తి.. చంద్రబాబును చూస్తే కియా కారు గుర్తొస్తుంది. జగన్ ప్రిజనరీ.. చంద్రబాబు విజనరీ. టీడీపీ అధినేతను అరెస్టు చేస్తే పార్టీ కార్యకర్తలు భయపడతారని అనుకున్నారు. కేసులకు భయపడేది లేదని జగన్ గుర్తుంచుకోవాలి. బాంబులకే భయపడని కుటుంబం మాది.. పనికిమాలిన కేసులకు భయపడతామా?అవినీతిపై చర్చకు సిద్ధమని జగన్‌కు సవాల్ చేస్తున్నా.. ఎవరు ఎంత అవినీతి చేశారో చర్చలో తేలిపోతుంది. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ బోర్డులు పెడుతున్నారు. మీ తల్లి, సోదరే మిమ్మల్ని నమ్మడం లేదు.. మేమెలా నమ్ముతాం? ప్రాణహాని ఉందని షర్మిల, సునీత చెప్పే పరిస్థితి వచ్చింది. ఇంట్లో ఉన్న మహిళలకే రక్షణ కల్పించలేని జగన్.. రాష్ట్ర ప్రజలకు కల్పించగలరా?జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన షర్మిలను బెదిరిస్తున్నారు. జగన్‌ను చూస్తే కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్ గుర్తొస్తారు. ఆయనకు 2 బటన్లు ఉంటాయి. బల్లపై ఒక బ్లూ బటన్, బల్ల కింద ఎర్ర బటన్. బ్లూ బటన్ నొక్కితే ఖాతాలో రూ.10 పడతాయి.. ఎర్ర బటన్ నొక్కగానే రూ.100 పోతాయి. 9 సార్లు విద్యుత్, 3 సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. భవిష్యత్తులో పీల్చే గాలికీ జగన్ పన్ను వసూలు చేస్తారేమో" అని వ్యాఖ్యానించారు.



# వాలంటీర్లకు జగన్ గుడ్ న్యూస్

- ఉత్తమ సేవలకు నగదు బహుమతులు
- ఈ నెల 15న తడికొండలో కార్యక్రమం
- 2.5 లక్షల మంది వాలంటీర్లు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వాలంటీర్లు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం జగన్ రెడ్డి వాలంటీర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. వరుసగా నాలుగో సంవత్సరం వాలంటీర్లను సన్మానించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కనీసం ఒక సంవత్సరం పాటు నిరంతరం పనిచేసిన ఈ వాలంటీర్లను గుర్తించి మూడు విభాగాల్లో నగదు బహుమతులు అందజేస్తారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురంలో ఈ నెల 15న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. వాలంటీర్లను సన్మానించేందుకు స్థానిక ఎమ్మెల్యేలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తమ తమ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. 2019 ఆగస్టు 15న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన కొద్దిసేపటికే వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ప్రతిపక్ష పార్టీలు ఈ వ్యవస్థను తప్పుపట్టాయి. అయితే, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 2.5 లక్షల మంది వాలంటీర్లు, పెగా వాలంటీర్లుగా పిలవబడుతూ, వారి పనితీరుకు రాష్ట్ర మరియు దేశ ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. సాధారణ అవార్డులతో పాటు, వైఎస్ఆర్ పెన్షన్, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ హ్యాండు వంటి వివిధ ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారుల మెరుగైన జీవన ప్రమాణాలను ప్రదర్శించే ఉత్తమ వీడియోలను చిత్రీకరించిన వాలంటీర్లకు ప్రత్యేక నగదు బహుమతులు ఇవ్వబడతాయి. మండల, మున్సిపల్, కార్పొరేషన్ స్థాయిల్లో మొత్తం 796 ఉత్తమ వీడియోలను ఎంపిక చేసి చిత్రీకరించిన వారికి రూ.15 వేలు నగదు బహుమతిగా అందజేస్తామని అధికారులు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో 175 ఉత్తమ వీడియోలను ఎంపిక చేసి, చిత్ర నిర్మాతలకు రూ.20,000 బహుమతిగా అందజేస్తారు. ఇంకా, జిల్లాలోని ప్రతి త్రైమాసికానికి ప్రాతినిధ్యం వహిస్తూ, జిల్లా స్థాయిలో ఉత్తమ వీడియోలను చిత్రీకరించిన 26 మంది వ్యక్తులకు రూ.25,000 ప్రత్యేక నగదు బహుమతి ఇవ్వబడుతుంది. తమ సేవలను గుర్తించినందుకు ఏపీ వాలంటీర్లు సీఎం జగన్ కు ప్రత్యేకంగా థ్యాంక్స్ చెబుతున్నారు.

# సీఎం జగన్ ఆస్తుల కేసు.. సుప్రీం కోర్టులో విచారణ

- సీబీఐ దర్యాప్తు ముగిశాకే ఈడీ దర్యాప్తు చేయాలన్న విజయసాయి, భారతి సిమెంట్
- విజయసాయి, భారతి సిమెంట్స్ కు అనుకూలంగా హైకోర్టు తీర్పు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం వైఎస్ జగన్ ఆస్తుల కేసులో సీబీఐ, ఈడీ కేసులపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. సీబీఐ దర్యాప్తు ముగిశాకే ఈడీ విచారణ చేపట్టాలని గతంలో విజయసాయి రెడ్డి, భారతి సిమెంట్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, సీబీఐ కేసుల్లో తీర్పు వచ్చాకే ఈడీ కేసుల్లో తీర్పు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే తెలంగాణ హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ నేపథ్యంలో, ఈడీ పిటిషన్ పై ఇవాళ జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన సుప్రీం ధర్మాసనం వాదనలు విన్నది. తీర్పుపై నిర్ణయాధికారం ట్రయల్ కోర్టుకే ఉంటుందని ద్విసభ్య ధర్మాసనం అభిప్రాయపడింది. సీఆర్పీసీ సెక్షన్ 309 ప్రకారం ట్రయల్ కోర్టుకు నిర్ణయాధికారం ఉంటుందని వివరించింది. ఈ సందర్భంగా జయప్పన్ కేసులో తీర్పును జస్టిస్ సంజీవ్ ఖన్నా ఉదహరించారు. ఈ మేరకు ఆదేశాలు ఇస్తామని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసుతో పాటు వేరే కేసులు కూడా ఉన్నాయని సొలిసిటర్ జనరల్ సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 27కి వాయిదా వేసింది.

# టీడీపీలోకి మరో వైసీపీ ఎంపీ..?


- ఎన్నికలకు ముందే మొదలిము జంపింగ్‌లు
- టీడీపీతో టచ్‌లో పలువురు నేతలు
- ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్రంలో ఎన్నికల హడావిడి కనిపిస్తోంది. వైఎస్సార్‌సీపీలో మార్పులు, చేర్పులు హీట్ పెంచుతున్నాయి. కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు టికెట్లు దక్కకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుంటున్నారు. ఈ క్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు టీడీపీతో టచ్‌లోకి వెళ్లారు. అధికారికంగా పార్టీలో చేరకపోయినా.. బెర్త్ కన్ఫం చేసుకునే పనిలో ఉన్నారు. ఇప్పటికే వైఎస్సార్‌సీపీ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఢిల్లీలో చంద్రబాబును కలిశారు. దీంతో టీడీపీలో చేరడం ఖాయమని.. నరసరావుపేట టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. తాజాగా మరో ఎంపీ టీడీపీలోకి వెళతారనే ప్రచారం మొదలైంది. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఈసారి టికెట్ లేదని అధిష్టానం తేల్చి చెప్పింది. అక్కడ పోటీ చేసే అభ్యర్థిని ఫైనల్ చేసే పనిలో ఉంది.. ఈ రేసులో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనకు రీజినల్ కో ఆర్డినేటర్ పదవి కూడా ఇచ్చారు. అయితే అధిష్టానం మాత్రం ఒంగోలు ఎంపీ సీటుపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. అయితే వైఎస్సార్‌సీపీ నుంచి టికెట్ హామీ లేకపోవడంతో మాగుంట పార్టీ మారడం ఖాయమనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఎంపీ ఇవాళ టీడీపీ అధినేత చంద్రబాబును హైదరాబాద్‌లో కలుస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. మాగుంట పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఢిల్లీ నుంచి రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారట. చంద్రబాబుతో సమావేశం అవుతారని.. ఆ తర్వాతే పార్టీ మార్పుపై క్లారిటీ వస్తుంది అంటున్నారు. మరోవైపు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఈ నెల 14వ తేదీ (బుధవారం) షెడ్యూల్ ప్రకటించారే కానీ.. మంగళవారం షెడ్యూల్ మాత్రం రాలేదు. దీంతో ఆయన మంగళవవారం హైదరాబాద్‌లో ఉంటారనే చర్చ జరుగుతోంది. చంద్రబాబుతో చర్చలు, సీటుపై హామీ తదితర అంశాలు తేలిన తర్వాత.. ఒంగోలు వెళ్లి అధికారికంగా టీడీపీలో చేరికపై స్పష్టత ఇచ్చే అవకాశం

# పవర్ స్టార్ పై నాకు నమ్మకం ఉంది

- కాపు సంఘం సేన వ్యవహస్థాపకుడు హరి రామ జోగయ్య లేఖ
- కాపులకు మేలుకొలుపు అంటూ బహిరంగ లేఖ
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఒక్కడిగా నిలబడాలి




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య కాపులకు మేలుకొలుపు పేరుతో మరో లేఖ విడుదల చేశారు. కాపులు, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజ్యాధికారం దక్కాలంటే ఐకమత్యం ప్రదర్శించాలని.. అందుకు ధైర్యవంతుడైన నాయకుడు కావాలి, జనాకర్షన గల సవ్యసాచి కావాలన్నారు. పవన్ కళ్యాణ్ పొత్తు ధర్మంలో తనకి దక్కాల్సిన ఎమ్మెల్యే, ఎంపీ సీట్లను దక్కించుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఆయన తీసుకునే ప్రతి నిర్ణయానికి ఒక వ్యూహం ఉంటుందనడంలో సందేహపడాల్సిన పనిలేదు.. ధైర్యంగా ముందుకు నడవండి అంటూ లేఖ ద్వారా పిలుపునిచ్చారు. కాపులు, బీసీల, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఆర్థికంగాను, విద్య, ఉద్యోగాలలోను బలహీనులమనే చెప్పాల్సి ఉంది. ఎన్నో ఏళ్ల తరబడి ఈ బడుగు బలహీనవర్గాలా వారందరూ అగ్రవర్ణాలలోని కొంతమంది నాయకులకు రాజకీయంగా వారికి తొత్తులుగా ఉంటూ ఊడిగం చేస్తూ కాలం గడుపుతున్న మాట నిజం. ఈ జాతుల్ని ఉపయోగించుకుంటూ వారు రాజకీయంగా ఎదుగుతున్నారు. రాజ్యాధికారం చేతుల్లో పెట్టుకుంటున్నారు. రాష్ట్రాన్ని ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. మన డబ్బుతోనే, మన శ్రమతోనే ఎదిగి తిరిగి మనల్ని కొంటున్నారు. దీనికి ముఖ్య కారణం మనం ఆర్థికంగాను, రాజకీయంగాను బలహీనులం. ఈ నిజాన్ని కాదనలేం. మన జాతులు యావత్తు యాచించే స్థితి నుండి శాసించే స్థితికి ఎదగాలి. రాజ్యాధికారం దక్కించుకోవాలి. గౌరవ స్థానం దక్కించుకోవాలి. ఆనాడే మనకు విముక్తి ఇది. ఎలా సాధ్యం? సాధ్యమే!' అన్నారు.ఈ కులాలకు రాజ్యాధికారం దక్కాలంటే ముందుగా మనం ఐకమత్యాన్ని ప్రదర్శించాలి. రాజకీయ లక్షణాలు పెంచుకోవాలి. మనం యితరులకు దేహీ అని చేయి చాచటం మానుకోవాలి. మన కాళ్లపై మనం నిలబడాలి. మనవాళ్లలో నాయకులుగా ఎదుగుతున్న వాళ్ళను సపోర్టు చేయటం ద్వారా వారిని ప్రోత్సహించాలి. వారి కాళ్లు పట్టుకోవటం ద్వారా క్రిందికి లాగటం మానుకోవాలి. వారికి మనం ఉన్నామంటూ ధైర్యం చెప్పడం ద్వారా రాజ్యాధికారం దక్కించుకొనే దిశగా చేతులందించి ముందుకు నడిపించాలి. అందుకు ధైర్యవంతుడైన నాయకుడు కావాలి. జనాకర్షణ గల సవ్యశాచి కావాలి. ఒకప్పుడు నేనున్నాంటూ చిరంజీవి వచ్చాడు. అందరం ఆదరించాం. చేయూత నిచ్చాం. అభిమన్యుడై మిగిలాడు. దీనికి సవాలక్ష కారణాలు' అన్నారు.

# జగనన్న దమ్ముంటే ఈ 9 ప్రశ్నలకు సమాధానం చెప్పు

- సీఎం జగన్ పై షర్మిల విమర్శలు
- 6 వేల డీఎస్సీ పోస్టులతో దగా
- నిరుద్యోగులను మోసం చేస్తున్నారు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం వైఎస్ జగన్ పైట్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఏపీ ప్రభుత్వం ఇటీవలే ఆరువేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఏపీ ప్రభుత్వం వేసిన ఈ డీఎస్సీ మీద షర్మిల ఫైరయ్యారు. మహానేత వైఎస్ఆర్ 52 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తే.. ఆయన వారసుడిగా చెప్పుకునే జగనన్న ఆరువేల పోస్టులతో దగా డీఎస్సీ వేశారంటూ విమర్శలు చేశారు. ఇదే క్రమంలో తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియాకు సవాల్ అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 25 వేల టీచర్ పోస్టుల భర్తీ ఎక్కడ అంటూ ప్రశ్నించిన షర్మిల.. ఐదేళ్లు నోటిఫికేషన్ వేయకుండా కాలయాపన ఎందుకు చేశారంటూ ప్రశ్నించారు. ఎన్నికలకు నెలన్నర ముందు 6 వేల పోస్టుల భర్తీ చేయడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అలాగే టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇస్తే అభ్యర్థులు దేనికి ప్రిపేర్ అవ్వాలని అన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లో పరీక్షలు పెట్టడం దేశంలో ఎక్కడైనా ఉందా అంటూ వైసీపీ ప్రభుత్వాన్ని షర్మిల విమర్శించారు. టెట్ కి 20 రోజులు, తర్వాత డీఎస్సీ మధ్య కేవలం 6 రోజుల వ్యవధ్ మాత్రమే ఇవ్వడం ఎంత వరకూ కరెక్ట్ అని ప్రశ్నించారు. YSR హయాంలో 100 రోజుల గడువు ఇచ్చిన సంగతి వారసుడు జగన్ కి గుర్తులేదా అని షర్మిల ప్రశ్నించారు. ఇచ్చిన సిలబస్ ప్రకారం ఒక్కో అభ్యర్థి 150 పుస్తకాలు చదవాలని మీకు తెలియదా అని అన్నారు. రోజుకి 5 పుస్తకాలు చదవడం అభ్యర్థులకు సాధ్యపడే పనేనా అని ప్రశ్నించారు. మానసిక ఒత్తిడికి గురిచేసి నిరుద్యోగులను పొట్టన పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా ? ఇది కక్ష్య సాధింపు చర్య కాదా అంటూ ఆరోపించారు .నవ రత్నాలు, జాతి రత్నాలు అని చెప్పుకొనే జగన్ ..ఆయన చుట్టూ ఉండే మంత్రులు ఈ 9 ప్రశ్నలకు దమ్ముంటే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



# ఏపీ రాజధానిగా హైదరాబాద్..?

- ఎన్నికల సమయంలో తెరపైకి రాజధాని అంశం
- ఉమ్మడి రాజధానిగా హైదారాబాద్ ను కొనసాగించాలి
- వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఎన్నికల సమయంలో ఏపీ రాజధాని అంశం మరోసారి కాక పుట్టిస్తోంది. అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్ వైజాగ్ అయ్యే దాకా హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలన్న వాదన వైసీపీదైతే, తిరుపతి రాజధాని అంశాన్ని కాంగ్రెస్ తెర మీదకి తెచ్చింది. ఆస్తుల పంపకం, హామీల అమలు జరగకుండా రాజధానిపై హక్కు వదులు కోకూడదంటున్న రాయలసీమ ఉద్యమకారులు తిరుపతి క్యాపిటల్‌పై రాజకీయ ఒత్తిడికి డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎన్నికల సమయంలో ఏపీ రాజధాని హడావుడి హాట్ టాపిక్ గా మారబోతోంది. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను మరికొంతకాలం కొనసాగించాలని ఏపీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వైజాగ్‌లో పరిపాలన రాజధాని ఏర్పాటు అయ్యే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఉంచే అంశంపై కేంద్రంతో చర్చిస్తామన్నారు వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి. ప్రస్తుతం ఏపీలో రాజధాని నిర్మాణం చేపట్టే పరిస్థితి లేదని.. వాస్తవ పరిస్థితుల్ని రాజ్యసభలో ప్రస్తావిస్తామన్నారు. అయితే ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఇంకొన్నేళ్లు కొనసాగించాలన్న ప్రతిపాదన మంచిదే అని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే ఇది వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే అని.. పార్టీ విధానం కాదని తెలిపారు. ఈ అంశంపై వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి భిన్నంగా స్పందించారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించడం సరికాదని తెలిపారు. ఇక ఐదేళ్లు కళ్ళు మూసుకుని ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు పెంచాలనడం ప్రజలను మోసం చేయడమే అన్నారు టీడీపీ నేత పత్తిపాటి పుల్లారావు. అమరావతిని నాశనం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ ప్రతిపాదన సరికాదని బీజేపీ నేత, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికే ఎవరి పరిపాలన వారు సాగిస్తున్నారని గుర్తు చేశారు.

# పవన్ హెలికాప్టర్ ల్యాండింగ్‌కు నో పర్మిషన్

- పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన వాయిదా
- హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి నిరాకరణ
- మండిపడుతున్న జనసైనికులు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలన్నీ ప్రచారంపై దృష్టిపెట్టాయి. రాజకీయ పార్టీల అధినేతలు అందరూ కార్యక్షేత్రంలోకి దూకి ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఉభయ గోదావరి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ ఉభయ గోదావరి జిల్లాలలో పర్యటించేందుకు పవన్ కళ్యాణ్ షెడ్యూల్ ఖరారైంది. షెడ్యూల్‌లో భాగంగా తొలిరోజు అంటే బుధవారం భీమవరంలో పవన్ కళ్యాణ్ పర్యటించాల్సి ఉంది. కానీ జనసేనకు ఊహించని షాక్ తగిలింది.బుధవారం భీమవరం వెళ్లేందుకు పవన్ కళ్యాణ్ రెడీ అయ్యారు. పవన్ కళ్యాణ్ హెలికాప్టర్‌లో వెళ్లేందుకు జనసేన నేతలు సైతం ఏర్పాట్లు చేశారు. అయితే ఊహించని విధంగా.. పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ ల్యాండింగ్‌కు స్థానిక అధికారులు అనుమతి ఇవ్వలేదు. దీంతో జనసేనాని భీమవరం పర్యటన వాయిదా పడింది. భీమవరం విష్ణు కాలేజీలో పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు హెలిప్యాడ్ కోసం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌కు జనసేన నేతలు దరఖాస్తు చేశారు. అయితే హెలికాప్టర్ ల్యాండింగ్‌కు విద్యుత్, రోడ్డు భవనాల శాఖ అధికారులు అనుమతి ఇవ్వలేదు. దీనిపై జనసేన నేతల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పవన్ కళ్యాణ్ పర్యటనను అడ్డుకునేందుకే ప్రభుత్వం ఇలా చేయిస్తోందని ఆరోపిస్తున్నారు. హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం హెలిప్యాడ్‌కై కలెక్టర్, పోలీసులకు దరఖాస్తు చేసినట్లు జనసేన నేతలు చెప్తున్నారు. కలెక్టర్, పోలీసు శాఖ నుంచి సానుకూల స్పందన వచ్చిందనీ.. అయితే విద్యుత్, ఆర్ అండ్ బీ అధికారులు మాత్రం అనుమతి ఇవ్వలేదని చెప్తున్నారు. దీంతో భీమవరం పర్యటన వాయిదా పడిందనీ, ఎప్పుడనేదీ తర్వాత చెప్తామని వెల్లడించారు.

# జగన్ అంటేనే నిజం..!

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- జనసేన, టీడీపీ కోసమే పనిచేస్తున్న షర్మిల
- జగన్ వల్లే ఏపీకి ఎక్కువ సాగునీటి జలాలు
- రాజ్యసభలో టీడీపీ ఖాళీ కాబోతోంది



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ లతో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేతులు కలపడం బాధాకరమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. టీడీపీ అజెండా మేరకే షర్మిల పని చేస్తున్నారని విమర్శించారు. 2018కి ముందు 60 లక్షల దొంగ ఓట్లను టీడీపీ చేర్పించిందని ఆరోపించారు. ఈ ఓట్ల కారణంగా వైసీపీ కూడా కొన్ని స్థానాల్లో ఓడిపోయిందని చెప్పారు. అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం సభ ఏర్పాట్లను పెద్దిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ వల్లే ఏపీకి ఎక్కువ సాగునీటి జలాలు వచ్చాయని పెద్దిరెడ్డి అన్నారు. జగన్ వల్ల ఏపీ రైతులకు జరిగిన మేలును తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర మంత్రులే చెపుతున్నారని తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను చూస్తే ఈ విషయం అర్థమవుతుందని చెప్పారు. జగన్ అంటేనే నిజం అని ప్రశంసించారు. రాజ్యసభలో టీడీపీ ఖాళీ కాబోతోందని ఆ పార్టీ పతనావస్థకు ఇదే నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏం చేసిందో కూడా చెప్పుకోలేని స్థితిలో టీడీపీ ఉందని ఎద్దేవా చేశారు. రాప్తాడు సిద్ధం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily





# ప్రజలకు అందుబాటులో ఉంటా

- ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతా
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, విశాల భారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం అల్విన్ డివిజన్ పరిధిలోని జయశంకర్ నగర్ బస్తీలో పర్యటించి స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా సమస్యను స్థానికులు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, మనెపల్లి సాంబశివరావు, శేషు, శిరీషా సత్తుర్,రవి,రఫిక్, కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో చర్చకు రాని కేసీఆర్..
# పులో.. పిల్లో ప్రజలే చెప్తరు

- అబద్దాలకు హద్దు పద్దు ఉండాలి
- 'ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే'.. అన్నట్లుంది..
- ప్రజల మనోభావాలను రెచ్చగొట్టే ప్లాన్
- త్వరలోనే తిరగబడి తరిమికొడ్తరు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. గతంలో ఎన్నడూ జరగని అన్యాయం, అరాచకం, అవినీతి, దోపిడీ పదేండ్ల బీఆర్ఎస్‌పాలనలో జరిగిందని రెవెన్యూ, ఐఅండ్‌పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. నల్గొండ సభలో బీఆర్ఎస్ చీఫ్ , మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ.. పొంగులేటి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'పులిలాగా పోరాడుతాను.. పిల్లిలా పారిపోను' అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. కృష్ణా జలాలపై అసెంబ్లీలో జరిగిన చర్చకు రాకుండా పిల్లిలా పారిపోయిన కేసీఆర్ ను పులి అంటారో? పిల్లి అంటారో ? తెలంగాణ ప్రజలే చెప్తారన్నారు. దేశంలోనే ఏ సీఎం చేయని అవినీతికి పాల్పడి ఇప్పుడేమో ఏమి ఎరుగని అమాయక చక్రవర్తులు లాగా నటిస్తున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోగానే తెలంగాణ ప్రజల ఉద్వేగాలను, మనోభావాలను రెచ్చగొట్టి, రాజకీయ ప్రయోజనాల కోసమే కొత్తగా కేఆర్ఎంబీ అంశాన్ని తెరపైకి తెచ్చి...ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే అన్నట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రెండు నెలల తర్వాత ఎట్టకేలకు ప్రజల ముందుకు వచ్చిన కేసీఆర్ నిజాలు మాట్లాడుతారని భావించామనీ, కానీ ఆయన తన సహజ పద్ధతిలోనే అబద్ధాలు మాట్లాడారని మంత్రి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చాలు.. బొంత పురుగు ను కూడా ముద్దు పెట్టుకుంటా...గొంగళి లో కూడా అన్నం తింటా... అని గొంతు చించుకొని మాట్లాడిన కేసీఆర్.. ఆయన అక్రమాలు తెలంగాణ సమాజం ముందుకు రాగానే.. కృష్ణా జలాల పై రాద్ధాంతం చేస్తున్నారని మండి పడ్డారు. గడిచిన పదేండ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన కేసీఆర్ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. 'కేసీఆర్‌పాపం పండింది.. ప్రజలు తిరగబడి ఆయనకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి.. పూలదండలు కాదు.. చెప్పుల దండలతో రెడీగా ఉన్నారు.. తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పే రోజు కూడా వస్తుంది. తెలంగాణ ప్రజలను మోసం చేసి గోబెల్స్ ప్రచారంతో రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా బుద్ధి రావడం లేదు. అబద్ధాలతోనే కాలం నడవదు అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.' అని పొంగులేటి ప్రకటనలో హెచ్చరించారు.



# ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన చెన్నకేశవులు గారిని తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు ఇప్ప పృథ్వీ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు చింతల రవీందర్ రెడ్డి, పురుషోత్తం కృష్ణ, వడ్లకొండ ప్రశాంత్, జాటోత్ చంద్రయ్య, తాళ్లపెల్లి వేణు, బానోత్ రామచంద్రు నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశి శాలువాతో సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను, అసాంఘీక శక్తులను అడ్డుకుని మండలాన్ని రాష్ట్రంలో ముందు వరుసలో నిలపాలని కోరారు. గత ఎస్సై గా బాధ్యతలు నిర్వహించిన శ్రవణ్ కుమార్ గారిని కూడా ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దారావత్ రవీందర్, బికోజీ, దేవా, నాయక్, దారావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్లుగా బీఆర్ఎస్ అడ్డుకుంటే..
# రెండు నెలల్లో కట్టబెట్టారు

- తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేయొద్దు
- కేంద్రం పెత్తనాన్ని ఎట్టి పరిస్థితులలో ఒప్పకునేది లేదు
- జల ఉద్యమం మొదటి అడుగు మాత్రమే.
- భవిష్యత్తులో మరింత ఉధృతం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**విశాలభారతి, హైదరాబాద్,:** తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లుగా అడ్డుకున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మాత్రం కేవలం రెండు నెలల్లోని కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని విమర్శించారు. తెలంగాణ భవన్ నుంచి 'చలో నల్లగొండ' బహిరంగ సభకు బయలుదేరే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేసే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పార్టీ గళమెత్తిందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు భయపడిన కాంగ్రెస్ ప్రభుత్వం తోకముడిచిందని చెప్పారు.తెలంగాణ ఎడారిగా మారుతుందిఅసెంబ్లీలో అబద్ధాలను ప్రచారం చేసిందని మండిపడ్డారు. కృష్ణా నదికింద ఉన్న ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించడం మంచిది కాదని, దానివల్ల తెలంగాణ ఎడారిగా మారుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి రేవంత్ రెడ్డి సర్కార్‌కు కనిపించడం లేదని, తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియ చెప్పాల్సిన అవసరం తమపై ఉందన్నారు. తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని ఎట్టి పరిస్థితులలో ఒప్పుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు ప్రారంభమైన జల ఉద్యమం మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో దీనిని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.



# జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో

**నార్కట్ పల్లి, విశాలభారతి:** మండలం చెర్వుగట్టు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జడల పార్వతి రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న ఏర్పాట్లని ఆర్డీఓ ఎన్. రవి పరిశీలించారు. వాహనాలకు పార్కింగ్ స్థలము, టాయిలెట్స్, గెస్ట్ హౌస్ తదితర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్డీవో వెంట ఎమ్మార్వో పద్మ, దేవస్థానం ఈవో, ఆర్ ఐ తరుణ్, ఏఈఈ కిరణ్ లు ఉన్నారు.



# విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ల పంపిణీ

**సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహన్**

**దేవరుప్పుల, విశాలభారతి:** కోలుకొండ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సేవలాల్ విద్యార్థి సేన తరపున పరీక్ష ఫ్యాడ్ లు అందజేయడం జరిగింది. విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి అనిల్ చౌహన్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి భారతదేశంలోని గిరిజనుల చేత భగవద్ ఈ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక క్రాంతి వీరుడు గా పూజించబడుతున్న బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జన్మదినోత్సవాన్ని గత 23 సంవత్సరాలుగా యావత్ భారతదేశంలోనే గాక ప్రపంచ నలుమూలల నుండి వేలాది భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రమైన సేవాఘడ్ ను దర్శించి పునీతులవుతున్నారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం ,అనిల్, బికోజి, తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండకు కదిలిన బిఆర్ఎస్ నాయకులు

**నూతనకల్, విశాలభారతి:** కృష్ణ బేసిన్ ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డుకి కెఆర్ ఎంబి అప్పగించవద్దు అని , కృష్ణా నది జల్లాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం నల్లగొండ జిల్లా కేంద్రంలో తలపెట్టిన చలో నల్లగొండ కేసీఆర్ బహిరంగ సభకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు బహిరంగ సభకు బయలుదేరిన నూతనకల్ మండలం, వివిధ గ్రామపంచాయతీ నుండి బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు యువకులు పాల్గొన్నారు.



# బీజేపీ ఉపాధ్యక్షులుగా రజనీకాంత్

**నియామక పత్రం అందచేసిన అధ్యక్షులు బింగి రమేష్**

**మరిపెడ, విశాలభారతి:** మండలంలో మంగళవారం బీజేపీ పార్టీ అధ్యక్ష కార్యదర్శుల నియామకాల్లో భాగంగా బీజేపీ మరిపెడ మండల ఉపాధ్యక్షుడు రజినికాంత్ ను నియమిస్తూ మానుకోట జిల్లా బిజెపి అధ్యక్షులు యలమంచలి వెంకటేశ్వర్ రావ్ ఆదేశాలతో,మరిపెడ మండల బిజెపి అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్ నియామక పత్రంను రజినికాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన మండల ఉపాధ్యక్షులు సొంటి రజినీకాంత్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చి, పార్టీని మండలంలో గ్రామాల వారీగా అభివృద్ధి చేస్తానని, అలాగే గ్రామాల్లో గ్రామ కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తానని, ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ నియామకానికి సహకరించిన పెద్దలందరికీ రుణపడి ఉంటానని, అలాగే నా పై నాయకుల ఆదేశాల మేరకు నడుచుకుంటూ వారి సలహాలు సూచనలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు..



# బహిరంగ సభకు బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం నల్లగొండలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి బహిరంగ సభకు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశానుసారం దేవరుప్పుల మండల ముఖ్య నాయకులు 32 గ్రామ పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, యువకులు 100 క్రూజర్సులలో బయలుదేరినారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ తీగల అధ్యక్షులు దయాకర్, జిల్లా నాయకులు పల్లా సుందరం రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం, కార్యదర్శి చింత రవి కొల్లూరి సోమయ్య, సుడిగెల హనుమంతు, అనంత రాజు, కృష్ణమూర్తి, బంగ అర్జున్, ఉసిపెల్లి కొండాజీ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ ని విమర్శిస్తే సహించేది లేదు

- మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్

**నూతనకల్, విశాలభారతి:** గత పది సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా ఉన్న గాధర్ కిషోర్ కుమార్ చేసిందేమీ లేదని, నియోజకవర్గంలో నియంత, అరాచక పాలనను కొనసాగించిన నీది కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కాదని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విర్శించే స్థాయి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ది కాదని . తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 60 రోజుల లోనే ప్రజలకు ఇచ్చిన రెండు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, మరికొద్ది రోజుల్లో మరో రెండు హామీలు కూడా అమలు చేస్తామని అన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కుంట చంద్రారెడ్డి,కుంట పవన్ రెడ్డి, పాల్వాయి పరుశరాములు, గంగరాజు,లింగయ్య,మాతంగి రాములు,పాల్వాయి కార్తీక్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.




# అల్పాహారం పంపిణీ కార్యక్రమం

**గరిడేపల్లి, విశాలభారతి:** మండల కేంద్రములోనీ లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల అధ్వర్యంలో మండలాల్లోని మూడు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అదనపు తరగతుల నిర్వహణ సమయంలో అందిస్తున్న అల్పాహార పంపిణీ కార్యక్రమాలలో భాగంగా నేడు గరిడేపల్లి మండలంలోని జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలు గరిడేపల్లి పొనుగోడు గానుగబండ కల్మల చెరువు ఉన్నత పాఠశాలలకు దాతలు గరిడేపల్లి జెడ్పిటిసి పెండెంశ్రీనివాస్ 10000 రూపాయలతో సహకరించగా పొనుగోడు సుందరి కృష్ణ ఉపాధ్యాయుడు నీల శ్రీనివాస్ కల్మలచెరువు రాచకొండ శబరిష్ 5000 రూపాయల చొప్పున అల్పార కార్యక్రమాలకు సహకరించారు గరిడేపల్లి హైస్కూల్లో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ ఎంఈఓ పానుగోతు చత్రు నాయక్ తో కలిసి విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు గత కొన్ని సంవత్సరాలుగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ పేద విద్యార్థుల పట్ల ఆదరణతో మూడు మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పార కార్యక్రమాలు క్లబ్ సభ్యులు మరియు దాతల సహకారంతో చేపట్టడం అభినందనీయమని విద్యార్థిని విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని తమ భవిష్యత్తును నిర్దేశించే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అప్పుడు దాతలకు కార్యక్రమ నిర్వాహకులకు అందరికీ తృప్తి కలుగుతుందని మరియు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఈఓ మరియు ప్రధానోపాధ్యాయులు చత్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం దాతలు అందిస్తున్న సహకారంతో విద్యార్థులు చదువుల్లో రాణించాలని కోరారు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలసమయంలో ఎటువంటి భయాందోళనలు ఒత్తిడిలేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని చదువులో రాణించే విద్యార్థులకు లయన్స్ క్లబ్ ప్రోత్సాహకాలు ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నార్కట్ పల్లికి విచ్చేసిన మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు

**స్వాగతం పలికిన ఎమ్మార్వో**

**నార్కట్ పల్లి విశాలభారతి:** జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని నల్లగొండ జిల్లా లో 3 రోజుల పర్యటన నిమిత్తం నార్కట్ పల్లి కి విచ్చేయగా వారికి హోటల్ వివెరా లో తహసీల్దార్ పద్మ స్వాగతం పలికారు. ఎమ్మార్వో వెంట హౌసింగ్ పిడి రాజ్ కుమార్,సిడిపిఓ హరిత,ఆర్ఐ తరుణ్ తదితరులు ఉన్నారు.





# నల్లగొండ సభకు తరలిన నాయకులు

**చిట్యాల, విశాలభారతి:** నల్లగొండ లో బిఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన "చలోనల్లగొండ" భారీ బహిరంగ సభకు చిట్యాల మండల, పట్టణ నాయకులు తరలి వెళ్లారు. ఊరుమడ్ల గ్రామం నుండి బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు అధ్వర్యంలో పట్టణం నుండి బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య అధ్వర్యంలో బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కృష్ణా నదిపై ప్రాజెక్టుల పెత్తనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం చేతుల్లో పెట్టిందని, తెలంగాణను మళ్లీ ఎడారిగా మారొద్దంటే మన నీళ్లు, హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది మల్లయ్య, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, రూపాని యాదయ్య, రూపని లక్ష్మయ్య, మర్రి భద్రయ్య, బోయ స్వామి, రూపని నరసింహ పాల్గొన్నారు.



# మరో జలసాధన ఉద్యమ శంఖారావం

**నల్గొండ సభకు బయల్దేరిన బిఆర్ఎస్ నేతలు**

**కొందుర్గు, విశాల భారతి:** కృష్ణా జిల్లాలో న్యాయమైన హక్కులను కాపాడేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మరొసారి సమరశంఖం పూరిస్తున్నారని వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కెఅర్ఎంబికి అప్పగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన సభనే చలో నల్గొండ బహిరంగ సభ కు కొందుర్గు మండల వ్యాప్తంగా వైస్ ఎంపీపీ రాజేష్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, శంకర్ గౌడ్, లింగం, రవి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి నీలం మధు ముదిరాజ్

- బహుజన సమాజ్ పార్టీకి రాజీనామా
- 15న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం



**పటాన్ చెరు, విశాల భారతి:** పటాన్ చెరు నియోజకవర్గం యువనేత, ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకుడు నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గం నుండి బీఎస్పి అభ్యర్థిగా పోటీ చేసిన నీలం మధు 46 వేల ఓట్లు సాధించి బలమైన నేతగా నిరూపించుకున్నారు. ప్రజా సేవ కోసం ప్రజా పాలనలో భాగస్వామి కావాలని, ఎన్ఎంఆర్ యువసేన, అభిమానుల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15న కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. బహుజన సమాజ్ పార్టీకి రాజీనామా చేసినట్టు మంగళవారం ప్రకటించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులతో కలిసి గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ దీప్దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో, ప్రజా పాలనలో తాను సైతం భాగస్వామి కావడానికి కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం, కార్యకర్తల అభిప్రాయం మేరకు బీఎస్పీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు నీలం మధు ముదిరాజ్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో చేరి అందరితో కలుపుగోలుగా ఉంటూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవ చేయడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తానని నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు.



# ఒకే కాన్సెప్ట్ తో ముందుకెళ్తే మార్పు వస్తుంది

**ఓయూ వీసీ**

**సికింద్రాబాద్, విశాల భారతి:** రాష్ట్ర వ్యాప్తంగా ఒకే స్కూల్ ఒకే కాన్సెప్ట్ తో ముందుకెళ్లితే విద్యార్థుల చదువులో మార్పు వస్తుందని ఓయూ వీసీ ప్రొ. రవీందర్ సూచించారు. యునివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యూకేషన్ వారి అద్వర్యంలో మంగళవారం బీఈడీ కాలేజ్ సెమినార్ హాల్లో " ఎంపవరింగ్ స్కూల్ గర్ల్స్ ఆఫ్ తెలంగాణ : రోల్ ఆఫ్ కెజిబీ' వీస్ ఇన్ లైట్ ఆఫ్ ఎన్ఈపి 2020 " అనే అంశంపై వర్కుషాప్ నిర్వహించారు. ఈ వర్కుషాప్ కు ముఖ్య అతిథులుగా హాజరైన వీసీ ప్రొ. రవీందర్ మాట్లాడుతూ.. బాలికల సాధికారిత కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. బాలికల పట్ల వివక్ష తొలగించేందుకు తల్లి తండ్రులు చిన్ననాటి నుంచే అవగాణ కల్పించాలని సూచించారు. ఒకే స్కూల్ ఒకే కాన్సెప్ట్ తో ప్రభుత్వం ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వర్కుషాప్ కో ఆర్డినేటర్ డా.పి.శంకర్ మాట్లాడుతూ.. బాలికల సాధికారతను వాళ్లంతట వాళ్లే సాధించుకోవడానికి ఇలాంటి వర్క్షాపులు దోహదవడుతాయన్నారు. ఈ వర్కుషాప్ లో వివిద స్కూల్స్ నుండి వచ్చిన విద్యార్థులు, టీచర్లు, ప్రొఫెసర్స్, ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ, ప్రొ. గడ్డ మల్లేశం. డిపార్ట్ మెంట్ హెడ్ ప్రొ.టి. మృణాలిని. ప్రిన్సిపల్ ప్రొ. కె. మూర్తి, మాజీ హెడ్,డీన్, ప్రిన్సిపాల్ ప్రొ. రామకృష్ణ, రమేష్ చంద్ర, ప్రొ. ఎస్. శ్రీనివాస్ రావు, రాజ ష్ కుమార్, డా.డి. సునిత తో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కాపాడండి..

- ప్రభుత్వ సొమ్ము కొల్లగొడుతున్న బడా నాయకులు..
- ప్రభుత్వ బోర్డు తొలగించి అక్రమ నిర్మాణాలు

**మేడిపల్లి, విశాల భారతి:** మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ రా చెరువు కింద సర్వే నంబర్ 262 లో గల 2 ఎకరాలను ఒక స్థానిక నాయకుడు, కొందరు కలిసి సర్వే నంబర్ 262 కు బై నంబర్లు వేసి అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకుని ప్లాట్స్ చేసి నిర్మాణాలు చేపట్టి కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వ సొమ్ము కోళ్లగొడుతున్నారని, అక్రమంగా నిర్మణాలు చేపడుతూన్నారని.. గతంలో ఈ స్థలం ప్రభుత్వానిది అని రెవెన్యూ అధికారులు పెట్టిన బోర్డులు తొలగించి అక్రమంగా నిర్మాణలు చేపడుతున్నారని వెంటనే సంబంధిత బాద్యులపై చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అఖిలపక్ష కమిటీ నాయకులు కోరుతున్నారు.

# చలో నల్గొండ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి, విశాల భారతి:** కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయంపై, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు నల్గొండ బహిరంగ సభకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి,రోజాదేవి రంగరావు,సింధు ఆదర్శ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సాయి బాబా,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం భారీ ర్యాలీగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రైతుల ప్రయోజనాలను గండి కొట్టే విధంగా కృష్ణా నది మీద ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేంద్రానికి దారాదత్తం చేస్తూ తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అనేక భాషలను కలుపుకోగలిగే శక్తి తెలుగు భాషకే ఉంది

**మహా సహస్రావధాని మేడసాని మోహన్**

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** ప్రపంచంలోని అనేక భాషలను తనలో కలుపుకో గలిగే సహజత్వాన్ని కోల్పోని మహత్తరశక్తి తెలుగు భాషకు స్వంతమని మహా సహస్రావధాని మేడసాని మోహన్ పేర్కొన్నారు. హెచ్ సియు తెలుగు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మానవీయ శాస్త్రాల ఆడిటోరియంలో 'వెయ్యేళ్ళ తెలుగు పద్య సాహిత్య వైభవం' అనే అంశంపై ప్రత్యేక ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో మేడసాని మోహన్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తెలుగు వారి వారసత్వం, సంస్కృతి, సాంప్రదాయిక జ్ఞానాన్ని పొందడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆచార్య దార్ల వివరించారు. తెలుగు ద్రావిడ భాషా జన్యమే అయినప్పటికీ అధికంగా సంస్కృత ప్రభావం ఉందని, దాని వల్ల వేద సంస్కృతి తెలుగు భాషలో కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగులో ఛందోబద్ధమైన పద్యం ఒక ప్రత్యేకత కాగా, అవధానం మరింత ప్రత్యేకంగా వెలుగొందుతుందని ఆయన వివరించారు. ఇతర భాషలతో పోలిస్తే తెలుగుకి గొప్ప రామణాయికత, ఇతర భాషల్లో లేని అనేక ప్రక్రియలు ఉన్నాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న మానవీయ శాస్త్రాల విభాగం డీన్ ఆచార్య వి.కృష్ణ పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన విషయాలను, విజ్ఞానాన్ని పొందవచ్చునని గౌరవ అతిథిగా పాల్గొన్న ఆచార్య ఎం.మురళీమనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పిల్లలమర్రి రాములు, ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య డి.విజయలక్ష్మి, ఆచార్య వారిజారాణి, డా.భూక్యాతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి. విజయకుమార్, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా ఇంకెన్నాళ్లు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని అక్రమ ఇసుకను రవాణా అరికట్టాలి కొద్ది సంవత్సరాల నుండి దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామం వాగు నుండి వందల టిప్పులుగా ఇసుకను డంపింగ్ చేసుకొని పక్క ఊరికి రాత్రి వేళల్లో పక్క ఊరిలోకి తరలించడం జరుగుతుంది. కావున అట్టి ఇసుక రవాణాను అడ్డుకొని దేవరుప్పుల మండల ఎమ్మార్వో గారి అనుమతులతోనే ఇసుకను కొట్టించవలసిందిగా . ఊరిలో ఇసుక డంపింగ్ చేసిన దానిని సీజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు అధికారులతో మొరపెట్టుకున్న ఆగకపోవడాన్ని గమనించగలరు లేని పక్షాన పై అధికారులతో కంప్లైంట్ ఇవ్వడం జరుగుతుంది. అని ఎమ్మార్వో గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఓడపల్లి పుల్లయ్య. ఉపాధ్యక్షులు పులిపంపుల సురేష్. గ్రామ ప్రధాన కార్యదర్శి చింత నిఖిల్, జిలకర కిషన్ నా రెడ్డి నర్సిరెడ్డి, అశోక్, చింత వెంకన్న , చింత కుమార్ పాల్గొన్నారు.




# మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తి సరోజినీనాయుడు

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** సరోజినీ నాయుడు జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ లోని తపశ్రీ ఫౌండేషన్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సరోజినీ నాయుడు జయంతికి ముఖ్య అతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడపైన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటానికి ఆకర్షితులై గోపాలకృష్ణ గోకులే సూచనలతో కాంగ్రెస్ పార్టీలో చేరి మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ వంటి స్వాతంత్రోద్యమ నాయకులతో కలిసి ఉద్యమంలో భాగస్వాములు చురుకైన పాత్ర పోషించారన్నారు. మహిళా హక్కులను, స్త్రీ, విద్యను ప్రోత్సహిస్తూ,మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచి మంచి వక్తగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించడానికి ప్రేరణత్మకమైన ఉపన్యాసాలు ఇచ్చేవారని సరోజిని చేసిన సేవలను కొనియాడారు.



# ఫతేనగర్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..

**కూకట్ పల్లి, విశాల భారతి:** కృష్ణా నదీ జలాల పై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న చలో నల్గొండ సభను విజయవంతం చేయాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఫతేనగర్ బీఆర్ఎస్ కార్యాలయం నుండి సుమారు 100 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీగా నల్గొండ సభకు బయలుదేరారు. కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల కృష్ణాజలాలు కేంద్ర పరిధిలోకి వెళ్లాయన్నారు. వాటిని సాధించుకునేందుకు సాగర్ ఆనకట్టు రైతాంగం పోరుబాట పట్టే సమయం ఆసన్నమైందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు.



# సమ్మెను విజయవంతం చేయండి

**ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు**

**సూర్యాపేట, విశాలభారతి :** ఫిబ్రవరి 16 న గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయుటకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అధికారం లోకి వచ్చిన పది సంవత్సరాలలో రైతులు, కార్మికులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి రకరకాల వేషాలు మోడీ వేస్తున్నారని ఆరోపించారు. గతంలో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారన్నారని, రైతులకు మద్దతు ధరల చట్టం అమలుకు పూనుకోలేదని, రైతులపై పెట్టినఅక్రమ కేసులు ఎత్తివేయలేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ చెప్పిన ప్రకారం 50 శాతం కలిపి మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎరువులపై సబ్సిడీలను తగ్గిస్తే ధరలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతు మరింత అప్పుల్లో కూరుకుపోతారన్నారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు . ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి లక్ష్మయ్య, బొడ్డు శంకర్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి తదితరులు పాల్గొన్నారు.



# జెవివి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఆదినారాయణకు నివాళులు

**సికింద్రాబాద్, విశాల భారతి :** జెవివి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రో.యం.ఆదినారాయణ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. పలువురు జెవివి నేతలు, ప్రజా సంఘాల, ఓయూ సైన్స్ కళశాల ప్రొపెసర్స్ నివాళులు అర్పిస్తు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇందులో సీసీయంబీ మాజీ డైరెక్టర్ డా.మోహన్ రావు, జెవివి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, కోశాధికారి రావుల వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజా, జెవివి రాష్ట్ర నాయకులు జితేందర్, చెలిమెల రాజేశ్వర్, బి.యన్.రెడ్డి, జెవివి హైదరాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర రావు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అమానుషం

**లాంగ్ డ్రైవ్ యాజమాన్యంపై ఫిర్యాదు**

**మేడిపల్లి, విశాల భారతి:**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అమానుషం జరిగింది. ఓ కంపెనీ యాజమాన్యం అదే సిబ్బంది మహిళలను, యువకులను బంధించి వారిపై దాడి చేసిన సంఘటన మేడ్చెల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లిలో లాంగ్ డ్రైవ్ కార్స్ కంపనీకి చెందిన యాజమాన్యం అందులోనే పనిచేసే తమపై గత ఆదివారం సాయంత్రం కిడ్నప్ చేసి ఆఫీస్ లో బంధించి దారుణంగా దాడి చేసి హింసించారని అన్నారు. దాడి చేసిన వారిలో యజమాని కొప్పుల హరిదీప్ రెడ్డి, హెచ్ఆర్ సాయి ప్రసన్న, అనూష, పూజ, మహేష్, రాజా, ముత్తు, వంశీ, సాయి, కుమార్, హలీం, హరిలు తమపై దాడి చేసారని, సోమవారం సాయంత్రం మహిళలు, రాత్రి యువకులను నిందితులు బెదిరించి వదిలి పెట్టారని అన్నారు. దీంతో వెంటనే మేడిపల్లి పోలీసు స్టేషనకు చేరుకొని పిర్యాదు చేసామని బాధితులు బాధితులు రిషిత(19), మధుమిత (23), సాయి తరన్ (23), ఓబెదు (23), నితిన్ (23), యోగి (23) లు తెలిపారు. అయితే దీనిపై పోలీసులు స్పందించలేదని అందులో ఓ గిరిజన మహిళా ఉండటంతో కుల సంఘ నాయకులు, బాధితుల తల్లిదండ్రులు పోలీస్ స్టేషనకు చేరుకొని పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసారని అన్నారు. తక్షణమే తమకు న్యాయం చేసి నిందుతులను అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బదితులు, కుల సంఘ నాయకులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళనకు దిగుతమని హెచ్చరించారు.

**సీఐ గోవింద రెడ్డి వివరణ :**

ముందుగానే కేసు నమోదు చేశామని, తరవాత గిరిజన మహిళా పిర్యాదుతో ఎస్సీ ఎస్టి కేసు కూడా నిందుతులపై నమోదు చేశామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్నదానం

**బెల్లంపల్లి, విశాల భారతి:** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు, కవయిత్రి, భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకుల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొడ్డున సతీష్, సభ్యులు దుర్గం మారుతి సేవకులు ఇగురపు భాస్కర్ ,ఏనుగు హేమలత , షేక్ పర్వీన్, సయ్యద్ షాహిన్ , సయ్యద్ అభిబ్ ఉన్నిసా, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి

- **ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**



**సూర్యాపేట,విశాలభారతి** : ఇమాంపేట గురుకుల విద్యార్థిని వైష్ణవి మృతి పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని, మృతి చెందిన వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో ఇటీవల మృతి చెందిన గురుకుల కళాశాల విద్యార్థిని దగ్గుబాటి వైష్ణవి కుటుంబాన్ని ఐద్వా, ఎస్ఎఫ్ఐ బృందం పరామర్శించి, వైష్ణవి మృతికి సంబంధించిన వివరాలను తల్లిదండ్రులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల కళాశాలలో వైష్ణవి మృతి చెందిన విశయంలొ అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, హాస్టల్ సిబ్బంది మీ అమ్మాయి ఉరేసుకొని చనిపోయిందని తల్లిదండ్రులకు చెబితే విద్యార్థిని శరీరంపై గాయాలు ఎలా అయ్యాయని ప్రశ్నించారు.వైష్ణవి చనిపోయాక తల్లిదండ్రులు, పోలీస్ లు రాకముందే డెడ్ బాడీ ని ఆసుపత్రి కి తీసుకెళ్లడం అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు.విద్యార్థిని చదువుకున్న సమయంలో ఉన్న రూముని గురుకుల కళాశాలను సందర్శించే విధంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవ తీసుకొవలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. విద్యార్థులు ఆత్మహత్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఐద్వా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపుదాస్ సాయికుమార్, ఐధ్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి లక్ష్మి,తతిథరులు పాల్గొన్నారు.



## నూతన మున్సిపల్ కమిషనర్ గా వీరేందర్

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా పి. వీరేందర్ బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ నుండి చిట్యాలకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు.



## కాన్షీ రామ్ కు భారతరత్న ఇవ్వాలి

- **దళిత నేతలను విస్మరించడం తగదు**
- **చెప్యాల ప్రకాష్**


**భీమదేవరపల్లి, విశాల భారతి:** దళితుల గొంతుక కాన్షీరామ్ కు భారతరత్న ఇవ్వాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రముఖులకు భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం. అయితే దళిత ప్రముఖులకు తగిన గౌరవం ఇవ్వకపోవడం, విస్మరించడం తగదని ప్రభుత్వం ఈ విషయంపై కూడా దృష్టి సారించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కండే సుధాకర్, కొడ ముంజ బాలరాజు, పొన్నాల వినోద్ కుమార్,వేముల జగదీష్, కొంకంటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**నూతనకల్, విశాలభారతి**: తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ ఫెడరేషన్(ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో నూతనకల్ మండల కేంద్రంలో ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్, కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలంటూ కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నూతనకల్ మండల అధ్యక్షులు ఎస్కే బాబ్ జాని, హమాలి ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి మూరగుండ్ల మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలను ఈ పదేళ్ల కాలంలో సవరించకుండా నిర్లక్ష్య వహించడంతో కార్మికుల జీవన ప్రమాణాలు దిగజారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని వీటిని నియంత్రించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, కార్మికుల హక్కులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై జరిగే గ్రామీణ భారత బంద్ ,సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరికంటి సైదులు, వీరబాబు, రవి, వెంకన్న, భవన నిర్మాణ కార్మికులు పిట్టల హుస్సేన్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



## పేదరికాన్ని వరించిన ప్రభుత్వ ఉద్యోగం

- **యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మాధవి**
- **పేదరికం వెంటాడుతున్నా వదలని లక్ష్యం**

**బూర్గంపాడు, విశాలభారతి** : ఇష్టంతో కష్టపడి చదివితే ఎన్ని ఇబ్బందులున్నా , ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎన్ని అవాంతరాలు వచ్చినా, పేదరికం వెంటాడుతున్నా అనుకున్న లక్ష్యానికి చేరుకోవచ్చని నిరుపేద కుటుంబానికి చెందిన కేసుపాక మాధవి నిరూపించింది. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నర్సింగ్ ప్రభుత్వ ఉద్యోగాల్లో మండల కేంద్రమైన బూర్గం పాడులోని అంబేద్కర్ కాలనీకి చెందిన మాధవిని ప్రభుత్వ ఉద్యోగం వరించింది. కొత్తగూడెం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నర్సింగ్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు మాధవి స్వీకరించింది. ఈ మేరకు మండల కేంద్రమైన బూర్గంపాడులోని అంబేద్కర్ కాలనీ వాసులు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన మాధవిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేసుపాక పుల్లయ్య, కేసుపాక రఘురాం, కేసుపాక డాక్టర్ మహేష్, కేసుపాక రాజేష్ ,పుట్టి ప్రసాద్ ,తోకల నాగరాజు, తోకల రాము, కడారి శ్రీను,అలవాల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండల కేంద్రంలో జరగబోయే సమ్మక్కసారక్క జాతర పనులను గత రెండు రోజులుగా ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఆలయ చైర్మన్ మాడుగుల వీరస్వామి మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర ప్రాంగణంలో జెసిబితో మట్టిని చదును చేసి గుంతలలో మట్టిని నింపుతునట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు,తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ లైట్స్, ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గుడి కందుల రాజు, జక్కుల ప్రకాశం, వీరారెడ్డి, రాజమోగిలి, తదితరులు పాల్గొన్నారు.



## ట్యాంకర్ బోల్తా.. డ్రైవర్ కు గాయాలు

**పినపాక, విశాలభారతి** : మండలం మల్లారం మూలమలుపు వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం సాయంత్రం మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై మల్లారం మూలమలుపు వద్ద మణుగూరు బిటిపిఎస్ నుండి యాష్ లోడ్ తో తాండూరు వెళుతున్న యాష్ ట్యాంకర్ రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి గాయాలు అవ్వగా గమనించిన స్థానికులు 108కు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సీఐ శివప్రసాద్, ఎస్సై వెంకటప్పయ్య ప్రమాద స్థలానికి చేరుకొని ప్రమాదంపై స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గాయాలు పాలైన డ్రైవర్ ను చికిత్స నిమిత్తం మణుగూరు 100 పడకల ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా తెలుస్తోంది, మూలమలుపును పరిశీలించి వెంటనే స్పందించిన సీఐ శివప్రసాద్ వేగ నియంత్రణ డ్రమ్ములను తక్షణమే ఏర్పాటు చేశారు. మూలమలుపుల వద్ద వేగంగా వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## గృహలక్ష్మి పథకం సద్వినియోగం చేసుకోవాలి

- **విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్**



**తిరుమలాయపాలెం, విశాలభారతి:** గృహజ్యోతి పథకం కోసం ప్రజా పాలన కార్యక్రమంలో అందజేసిన సమాచార ధ్రువీకరణ కార్యక్రమం విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సురేందర్ డి ఈ నాగేశ్వరరావు ఏ డి ఈ రామకృష్ణ ఆదేశాల మేరకు తిరుమలాయపాలెం విద్యుత్ శాఖ అధికారి ఏఈ రవికుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ద్వారా మండలంలో తిరుమలాయపాలెం పిండిపోలు తిప్పారెడ్డిగూడెం హైదర్ సాయిపేట పాతర్లపాడు ఐదు సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం దమ్మాయిగూడెం వేదుళ్ళ చెరువు పాపాయిగూడెం కేశవపురం అజ్మీర తండా రాకాసి తండా జల్లేపల్లి జోగులపాడు పాతర్లపాడు హైదర్ సాయిపేట పడమటి తండా గోల్ తండా గోపాయిగూడెం చంద్రు తండా ఆయా గ్రామాల్లో విద్యుత్ అధికారులు సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ స్పాట్ బిల్డింగ్ ధ్రువీకరిస్తున్నారు.

## గురుకుల పీజీటీ ఉద్యోగం సాధించిన రజినీకాంత్



**ఆర్మూర్, విశాల భారతి:** గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (PGT) ఫలితాల్లో నందిపేట్ మండలం ఉమ్మెడ గ్రామానికి చెందిన ఉప్పరి గంగమని శివరాజ్యం చిన్న కుమారుడు ఉప్పరి రజినీకాంత్ రాష్ట్రస్థాయిలో 26వ స్థానం సాధించారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రజనీకాంత్ తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ ఇద్దరు కుమారులను చదివించారు. పెద్ద కుమారుడు ఉప్పరి రాజశేఖర్ కేంద్ర ప్రభుత్వంలో కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ గ్రూప్ఏ గెజిటెడ్ అధికారిగా ఉన్నత ఉద్యోగంలో స్థిరపడ్డాడు. సోమవారం ప్రకటించిన గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ఫలితాల్లో రజినీకాంత్ ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## గ్రామీణ బంద్ కు మద్దతు

- **హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి**

**సూర్యాపేట, విశాలభారతి**: ఫిబ్రవరి 16న జరుగు పారిశ్రామిక గ్రామీణ బంద్ కు వ్యవసాయ మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందిని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాధి వెంకటేశ్వర్లు తెలిపారు.

మంగళ వారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో హమాలీలతో నెమ్మాది మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక, కర్షక వ్యతిరేక నిర్ణయాల వల్ల రైతు కూలి కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే చట్టాలు తెచ్చారని విమర్శించారు. సమాజానికి లాభాలు తెచ్చే ప్రయత్నం చేయలేదన్నారు.హామాలీ కార్మికులు ఎగుమతి దిగుమతి చేయటం వల్ల చిన్న వయస్సులో నడుములు వంగి, కాళ్లు వంకర పోతున్నాయని అయన వాపోయారు. వెయ్యి మంది పైగా ఉన్న వ్యవసాయ మార్కెట్ లో హమాలీ కార్మికులకు మంచి నీటి అవసరం ఎంతైన ఉందన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే స్వీపర్స్, డబ్బా, దడవాయి కార్మికులకు రాను పోను చార్జీలు, ప్రతి కార్మికుడికి 150 రూపాయల చార్జీలు,గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పిబ్రవరి 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్ లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని నెమ్మాది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు, హమాలీ సంఘం అధ్యక్షుడు లింగనాయక్, సత్త నాయక్, బద్రు నాయక్, వేల్పుల వెంకన్న, నర్సింహా రావు, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## విఠలా చార్యని సన్మానించిన టీడీపీ నాయకులు

**రామన్నపేట, విశాలభారతి:** తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, తెలుగురైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలసి పద్మ శ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ కూరేళ్ల విఠలా చార్య ని వారి స్వగృహంలో కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఠలాచార్య కృషిని గుర్తించి పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం మరియు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఘనంగా సన్మానించడం.. ఈ ప్రాంతానికే గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన విఠలాచార్య జీవితం ఈ ప్రాంతానికి ఆదర్శం అని అన్నారు. వారి స్వంత భూమిని పేదలకు పంచి వారి ఇంటిని గ్రంధాలయంగా మార్చిన ధన్యజీవి విఠలాచార్య అన్నారు.ఈ కార్యక్రమంలో టి.యన్. యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జాఫజల్ బేగ్,వెల్లంకి టి.డి.పి గ్రామశాఖ అధ్యక్షులు పోచబోయిన నరసింహా, నాయకులు సిరిగిరెడ్డి నరసింహా రెడ్డి,బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డులు సత్వరమే విడుదల చేయాలి

- **రేషన్ కార్డు లేక సంక్షేమ పథకాలకు దూరం అవుతున్న ప్రజలు**
- **సామాజిక కార్యకర్త కర్నె రవి**


**మణుగూరు, విశాలభారతి**: రేషన్ కార్డులు లేకపోవడం వల్ల ఎందరో నిరుపేదలు సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే స్పందించి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులు, నూతన రేషన్ కార్డుల ఆన్లైన్ ప్రక్రియను చేపట్టాలని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం మణుగూరు మండల తాసిల్దార్ ను కలిసి, మణుగూరు మండల వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులను విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గ్యారెంటీలకు తప్పనిసరిగా రేషన్ కార్డు కావాలని నిబంధన ఉన్నందున, ఎందరో నిరుపేదలకు రేషన్ కార్డు లేని కారణంచేత సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని అన్నారు. కొత్తగా పెళ్లయిన యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన తాసిల్దార్ ను కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com



# 15న మమ్ముట్టి 'భ్రమయుగం'



వైవిధ్యమైన చిత్రాలతో అలరించే మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తెలుగు ప్రేక్షకులకు కూడా ఎంతగానో చేరువయ్యారు. ఇప్పుడు ఆయన మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమయ్యారు. మమ్ముట్టి ప్రధాన పాత్రలో 'భూతకాలం' ఫేమ్ రాహుల్ సదాశివన్ రచన మరియు దర్శకత్వంలో నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై చక్రవర్తి రామచంద్ర & ఎస్.శశికాంత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మలయాళ చిత్రం 'భ్రమయుగం'. హారర్‌థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించడం కోసం ప్రత్యేకంగా ఏర్పడిన నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్.. వైనాట్ స్టూడియోస్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించింది. ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకోవడంతో 'భ్రమయుగం' చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ కట్టిపడేసింది. ఫిబ్రవరి 10న అబు దాబిలో జరిగిన వేడుకలో మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. చాలా కాలం తర్వాత బ్లాక్ అండ్ వైట్ లో రూపొందిన ఈ చిత్ర ట్రైలర్ కొత్త అనుభూతిని ఇస్తోంది. పాచికల ఆట నేపథ్యంలో, తర్వాత ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠను రేకెత్తిస్తూ సాగిన ట్రైలర్.. సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. థియేటర్లలో సీటు అంచున కూర్చొని ఈ సినిమా చూడటం ఖాయమనేది ట్రైలర్ తో అర్థమైంది. అలాగే ట్రైలర్ సాంకేతికంగా ఎంతో ఉన్నతంగా ఉంది. 'భ్రమయుగం' కథ కేరళలో మాయ/తంత్రంతో నిండిన యుగంలో నడుస్తుంది. ఒక గాయకుడి జీవితంలో జరిగిన అనూహ్య ఘటనల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా 2024, ఫిబ్రవరి 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# సాయి పల్లవి... సన్నాఫ్ సూపర్ స్టార్



**లేడీ పవర్ స్టార్ అంటూ అభిమానులు పిలుచుకునే ఫిదా బ్యూటీ సాయి పల్లవి గత ఏడాది పెద్దగా సినిమాలు చేయలేదు. ఆ గ్యాప్ ని ఫిల్ చేసే విధంగా ఈ ఏడాది ఏకంగా నాలుగు అయిదు సినిమాలకు కమిట్ అయ్యింది. అందులో మూడు సినిమాలు ఇప్పటికే షూటింగ్ ప్రారంభం కాగా మరో రెండు మూడు త్వరలో షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. తమిళ్ మరియు తెలుగు సినిమాల్లోనే కాకుండా సాయి పల్లవి బాలీవుడ్ లో కూడా నటిస్తోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా నటిస్తున్న సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు... కానీ తాజాగా లీక్ అయిన ఫోటోలు ఆ విషయాన్ని తెలియజేస్తున్నాయి. జునైద్ ఖాన్ మొదటి సినిమా మహారాజ్ విడుదలకు సిద్ధం అవుతోంది. ఇదే సమయంలో ఆయన రెండో సినిమా కూడా షురూ అయ్యింది. అమీర్ ఖాన్ స్వయంగా నిర్మిస్తున్న జునైద్ రెండో సినిమా షూటింగ్ ప్రస్తుతం జపాన్ లో నిర్వహిస్తున్నారట. జునైత్ తో పాటు సాయి పల్లవి కూడా తాజా షెడ్యూల్ లో పాల్గొంటుందట. షూటింగ్ గ్యాప్ లో జునైద్ మరియు సాయి పల్లవి మంచు లో సరదాగా ఆడుతున్న ఫోటోలు రెండు సోషల్ మీడియాలో లీక్ అయ్యాయి. దాంతో ఇద్దరు కలిసి నటిస్తున్నారు అంటూ కన్ఫర్మ్ అయ్యింది. కంటెంట్ ఓరియంటెడ్ పాత్రలకు మాత్రమే ఓకే చెప్పే ఈ అమ్మడు జునైద్ తో చేస్తున్న సినిమా ఎలా ఉంటుందో చూడాలి. ఇక తెలుగులో సాయి పల్లవి తండేల్ సినిమాలో నాగ చైతన్య కు జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. తమిళ్ లో శివకార్తికేయన్ కు జోడీగా కూడా ఈమె నటిస్తోంది. గతంలో హిందీ ప్రేక్షకులను వెబ్ సిరీస్ తో పలకరించిన సాయి పల్లవి ఈసారి జునైద్ ఖాన్ సినిమాతో పలకరించబోతుంది. మరి బాలీవుడ్ లో సాయి పల్లవి కి హిట్ దక్కేనా చూడాలి.**

# వాలెంటైన్స్ డే స్పెషల్ 14న "బేబి" రీ రిలీజ్

గతేడాది బిగ్గెస్ట్ బాక్సాఫీస్ హిట్ గా నిలిచిన "బేబి" సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న థియేటర్స్ లోకి రీ రిలీజ్ కు వస్తోంది. మేకర్స్ ఇవాళ ఈ విషయాన్ని అనౌన్స్ చేశారు. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ హీరో హీరోయిన్లుగా దర్శకుడు సాయి రాజేశ్ ఈ సినిమాను రూపొందించారు. బేబి చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఎస్‌కేఎన్ నిర్మించారు. బేబి సినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి, విరాజ్ పర్ ఫార్మెన్స్ కు మంచి పేరొచ్చింది. చాలారోజుల తర్వాత టాలీవుడ్ లో జెన్యూన్ ప్రేమకథతో సక్సెస్ అందుకుంది బేబి సినిమా. బాక్సాఫీస్ దగ్గర 100 కోట్ల రూపాయల గ్రాసర్ గా నిలిచిన బేబి...మొత్తం సౌత్ లో సూపర్ సక్సెస్ అందుకుంది. ఓటీటీలోనూ పలు రికార్డులు క్రియేట్ చేసింది. కల్ట్ బొమ్మగా బేబి ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీలో పేరు తెచ్చుకుంది. వాలెంటైన్స్ డే రోజున యువ ప్రేక్షకులు, ప్రేమికులు చూసేందుకు బేబి ది బెస్ట్ ఆప్షన్ అనుకోవచ్చు. లవర్స్ పూర్తిగా ఎంగేజ్ అయ్యే రోజు కాబట్టి ప్రేమికుల దినోత్సవం రోజు థియేటర్స్ లో "బేబి" సందడి చేయబోతోంది.



# 'సిద్ధార్థ్ రాయ్' నుంచి ఎమోషనల్ సాంగ్

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ 'సిద్ధార్థ్ రాయ్' తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి 'సిద్ధాంతం' పాటని విడుదల చేశారు. సినిమాలో చాలా కీలకమైన ఈ పాటని రధన్ పవర్ ఫుల్ ఎమోషనల్ నెంబర్ గా కంపోజ్ చేశారు. బాలాజీ రాసిన సాహిత్యం కథలోని లోతుని డెప్త్ ని తెలియజేస్తుంది. సింగర్ శరత్ సంతోష్ మనసుని హత్తుకునేలా పాటని ఆలపించాడు. ఈ ఎమోషనల్ నెంబర్ లో దీపక్ సరోజ్ పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. యూనిక్ కాన్సెప్ట్, కంటెంట్ తో రూపొందిన ఈ చిత్రం టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే వైరల్ అయి హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. ఇప్పుడు విడుదలైన పాట సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచింది.



# 23న వ్యూహం, మార్చి 1న శపథం థియేట్రికల్ రిలీజ్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను నేపథ్యంగా తీసుకుని ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ రూపొందించిన సినిమాలు "వ్యూహం", "శపథం". ఈ సినిమాలను రామదూత క్రియేషన్స్ బ్యానర్ లో దాసరి కిరణ్ కుమార్ నిర్మించారు. ఈ మూవీస్ లో వైఎస్ జగన్ పాత్రలో అజ్మల్ నటించగా...వైఎస్ భారతి పాత్రలో మానస కనిపించనుంది. సెన్సార్ అడ్డంకులు దాటుకున్న "వ్యూహం" ఈ నెల 23న, "శపథం" మార్చి 1న గ్రాండ్ గా థియేటర్స్ లోకి రాబోతున్నాయి. ఈ సినిమాల ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ - "వ్యూహం", "శపథం" సినిమాల రిలీజ్ విషయంలో నేను థ్యాంక్స్ చెప్పాల్సిన ఒకే ఒక వ్యక్తి నారా లోకేష్. నేను, దాసరి కిరణ్ కుమార్ ఈ సినిమాలను డిసెంబర్ లో రిలీజ్ చేయాలని అనుకున్నాం. లోకేష్ కోర్టుకు వెళ్లి మా సినిమా రిలీజ్ ను అడ్డుకున్నారు. ఇప్పుడు సరిగ్గా ఎలక్షన్స్ కు ముందు మా రెండు సినిమాలు రిలీజ్ అయ్యేలా పరోక్షంగా హెల్ప్ చేసింది నారా లోకేష్. అందుకే ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. డిసెంబర్ లో రిలీజ్ అయి ఉంటే ఈపాటికి జనం మర్చిపోయేవారు. నేను ముందు నుంచీ చెబుతున్నా..ఎవరైనా ఏ సినిమానైనా రిలీజ్ ను కొన్నాళ్లు ఆపించగలరు గానీ శాశ్వతంగా సినిమా రిలీజ్ కాకుండా ఆపలేరు. వారం రోజుల తేడాలో రెండు సినిమాలు రిలీజ్ కావడం వల్ల ఇబ్బందే ఉండదు. నచ్చితే రెండు సినిమాలూ చూస్తారు. నచ్చకుంటే రెండూ చూడరు. సెన్సార్ అనేది ఔట్ డేటెడ్ వ్యవస్థ. ఏ కథ తీసినా వాళ్లకు అభ్యంతరాలు ఉంటాయి. ఈ సినిమాలో కొన్ని సీన్స్ తీసేశారు. అయినా కథలోని ఎమోషనల్ కంటెంట్ మిస్ కాలేదు. ప్రజా జీవితంలో ఉన్న కొందరి మీద మనకు కొన్ని అభిప్రాయాలు ఉంటాయి. అలా నాకు ఉన్న అభిప్రాయాలతో వాస్తవ ఘటనల నేపథ్యంగా నేను వ్యక్తీకరించిన సినిమాలే వ్యూహం, శపథం. ఈ సినిమాలు ఎవరి మీద ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తాయి అనేది నేను చెప్పలేను. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఫిలిం మేకర్ కు వాస్తవ ఘటనలను తన కోణంలో తెరకెక్కించే స్వేచ్ఛ ఉందని హైకోర్టు మాకు ఇచ్చిన ఆర్డర్స్ లో పేర్కొంది. వైఎస్ గారి మృతి నుంచి వైఎస్ జగన్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసేవరకు వ్యూహం కథ ఉంటుంది. జగన్ సీఎం ప్రమాణ స్వీకారం నుంచి చంద్రబాబు జైలుకు వెళ్లేవరకు శపథం కథ చూపిస్తున్నాం. నేను ఈ సినిమాను జగన్ కోసం కాదు పవన్, చంద్రబాబు కోసం తీశాను. అన్నారు.



# సౌత్‌లో బిజీ బీజీగా

**హిందీ బుల్లి తెర నుంచి బాలీవుడ్ లో అడుగు పెట్టి అక్కడ నుంచి సీతారామం ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం బాలీవుడ్ తో కంటే ఎక్కువగా సౌత్ సినిమాల్లో నటిస్తోంది. తెలుగు లో విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ సినిమాలో చేస్తున్న విషయం తెల్సిందే. ఇక తమిళంలో శింబు హీరోగా నటించబోతున్న సినిమాతో పాటు శివ కార్తికేయన్ సినిమాలో కూడా ఈ అమ్మడు నటించబోతుందనే వార్తలు వస్తున్నాయి. అంతే కాకుండా తమిళ స్టార్ అజిత్ హీరోగా రూపొందబోతున్న సినిమాలో కూడా మృణాల్ ను ఎంపిక చేశారు అనే వార్తలు జోరుగా వస్తున్నాయి. తెలుగు లో బ్యాక్ టు బ్యాక్ సీతారామం మరియు హాయ్ నాన్న సినిమాలతో ఆకట్టుకున్న మృణాల్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సౌత్ తో పోల్చితే బాలీవుడ్ నుంచి మంచి ఆఫర్లు రావడం లేదు. అందుకే నాకు మంచి పాత్రలు వచ్చిన చోటే ఎక్కువ సినిమాలు చేయాలనుకుంటున్నాను. ఎప్పుడు కూడా హీరోయిన్ పాత్రకు, లేదంటే ప్రత్యేకమైన పాత్రలు చేయాలని కాకుండా నటనకు స్కోప్ ఉన్న ప్రతి ఒక్క పాత్రను చేయాలి అనేది నా కోరిక. నేను కెరీర్ ఆరంభంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ముఖ్యంగా సినిమాల్లో ఆఫర్ల కోసం సంప్రదించిన సమయంలో నువ్వు గ్లామర్ పాత్రలు చేయలేవు అన్నారు. స్కిన్ షో చేసే పాత్రలు నాకు చేతనవ్వదు అన్నారు. అయితే నేను దర్శకులు నా నుంచి ఎలాంటి పాత్రలు కోరుకుంటారో అలాంటి పాత్రను చేసి నన్ను నేను నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తున్నాను. సౌత్ లో అత్యధిక పారితోషికం అందుకుంటున్న హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉన్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సౌత్ పాన్ ఇండియా మూవీస్ ల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. ఫ్యామిలీ స్టార్ తర్వాత తెలుగు లో పెద్ద సినిమాలను వరుసగా దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.**

# 'ఆపరేషన్ వాలెంటైన్'లో రుహాని శర్మ



## మాస్ కా దాస్ విశ్వక్ సేన్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మేడిన్ బాలీవుడ్ ప్రాజెక్ట్ 'ఆపరేషన్ వాలెంటైన్' ఎడ్జ్ ఆఫ్ ది సీట్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రామిస్ చేసిన గ్రిప్పింగ్ టీజర్, వందేమాతరం, గగనాల చార్ట్ బస్టర్ సాంగ్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఐఏఎఫ్ ఆఫీసర్‌గా నటిస్తుండగా, మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించనుంది. ట్యాలెంటెడ్ యాక్ట్రెస్ రుహాని శర్మ కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తోంది. తాజాగా మేకర్స్ రుహాని శర్మను తాన్య శర్మగా పరిచయం చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో ఎయిర్ ఫోర్స్ పైలెట్ యూనిఫాంలో డైనమిక్ గా కనిపించింది రుహాని శర్మ. 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రం దేశంలోని వైమానిక దళ వీరుల అలుపెరగని పోరాటాన్ని, దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొనే సవాళ్లను అద్భుతంగా చూపించబోతుంది. ఆపరేషన్ వాలెంటైన్' కు శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు. ఆపరేషన్ వాలెంటైన్ మార్చి 1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.